వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం II, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు



## ప్రజాపాలన దరఖాస్తుల సర్వే వివరాల నమోదును...

# త్వరగా పూర్తిచేయాలి

16 పేజీలో

**జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



*జనగామ టౌన్, ప్రభాతవార్త :*

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సబ్సిడీ అర్జీదారుల సమగ్ర వివరాలను యాప్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య అదనపు

2లో..



- ఆరు గ్యారంటీలకు అధిక ప్రాధాన్యత
- ప్రజాపాలనలో ప్రజారంజక బడ్జెట్
- బడ్జెట్‌పై ఓరుగల్లు వాసుల బిన్న స్వరాలు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి 2024-25 వార్షిక సంవత్సరానికి గాను తెలంగాణ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను...

## సంక్షేమానికి పెద్దపీట.......

# రాష్ట్ర బడ్జెట్




ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క శనివారం రాష్ట్ర శాసన సభలో ప్రవేశపెట్టారు. తెలంగాణ వార్షిక బడ్జెట్ మొత్తం రూ. 2,75,891 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా ఇట్టి బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు అధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రజాసంక్షేమమే ద్యేయంగా ప్రజాపరిపాలనను అందిస్తానని చెప్పిన రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టామని ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క అసెంబ్లీలో తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో రెవిన్యూశాఖకు 2,0178 కోట్లు కాగా మూలధన వ్యయం క్రింద 29.669 కోట్లుగా పేర్కొన్నారు. మొత్తం బడ్జెట్‌లో శాఖల వారిగా చూసినట్లయితే నిధుల కేటాయింపులు ఇలా ఉన్నాయి. ఆరు గ్యారంటీల అమలు కోసం రూపాయలు 53.196 కోట్లు పరిశ్రమల శాఖకు రూ.2543 కోట్లు, ఐటి శాఖకు రూ. 774 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు 40080 కోట్లు, పురపాలక శాఖకు 11692 కోట్లు, మూసి

## బెల్ట్‌షాపులపై ....



# కొరడా..?



- టాస్క్‌ఫోర్స్ వరుసదాడులు
- 40 రోజుల్లో 43 కేసులు
- రూ. 20 లక్షల మద్యం సీజ్
- లోకల్ పోలీసుల నిర్లక్ష్యం..!

*వరంగల్ క్రైం బ్యూరో, ప్రభాతవార్త*

టాస్క్‌ఫోర్స్ పోలీసులు బెల్ట్ షాపు లపై కొరడా ఝులి పిస్తున్నారు. అనధి కారికంగా మద్యం విక్రయిస్తున్న అడ్డాలపై వరుస దాడులు చేస్తున్నారు. నిర్వా హకులపై కేసులు నమోదు చేస్తున్నారు. అంతేగాకుండా పెద్ద సంఖ్యలో మద్యం సీజ్‌చేస్తున్నారు. గడిచిన 40రోజుల్లో కమిషనరేట్ పరిధిలోని సుమారు 43 బెల్ట్‌షాపులపై రూ. 20 లక్షల 87 వేల 920 విలువ గల మద్యం స్వాధీన పరుచు కున్నారు. ఈ మేరకు నిర్వాహకులు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. మరోసారి మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరికలు జారీచేశారు.

2 పేజీలో

**బెల్ట్‌షాపులపై సర్కార్ సీరియస్..?**

కాంగ్రెస్ సర్కార్ బెల్ట్‌షాపుల నిర్వాహణపై సీరియస్‌గా వ్యవహరిస్తోంది. నగరాలు, గ్రామాల్లో అక్రమ మద్యం విచ్చలవిడి అమ్మకాలపై ప్రత్యేకదృష్టి సారించింది. ఎట్టిపరిస్థితుల్లో వాటిని ఉపేక్షించొద్దని



## వరంగల్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పరిశీలనలో...

# డాక్టర్ బి.నిరంజన్

**మద్దతు తెలుపుతున్న విద్యార్థులు మేధావులు, ఉద్యోగస్తులు మరియు వివిధ సంఘాలు**

**ప్రతి పక్షాలకు దీటైన అభ్యర్థి**

**యూనివర్శిటిల నుండి ఒకరికి అవకాశం**

*ప్రభాతవార్త వరంగల్:*

గత అసెంబ్లి ఎలక్షన్‌లో ఉద్యమాల పురిటి గడ్డ బిఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ఉమ్మడి వరంగల్ జిల్లాలో కేవలం రెండు సీట్లు మాత్రమే బిఆర్ఎస్ గెలిచింది. పది అసెంబ్లి సీట్లు కోల్పోయిన నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లాలో ముఖ్యంగా అర్బన్ ప్రాంతమైన వరంగల్ లోక్‌సభ పార్లమెంట్ స్థానాన్ని ఏ విధంగానైనా కైవసం చేసుకోవాలన్న ఉద్దేశంతో పార్టీ పట్ల నిబద్దత కలిగి ఉద్యమ నేపథ్యంతో పాటు యూనివర్శిటిలో పనిచేస్తున్న బలమైన అభ్యర్థి కోసం అధిష్టానం ఆలోచిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఉస్మానియా

# గుడిసెలు ధ్వంసం,

# వీధిన పడిన జీవనం





**మిషన్‌లతో షాపులను కూల్చివేసిన దురాఘతం**

**మేడారంలో ఉద్రిక్త పరిస్థితులు**

**నెలకొనడంపై ఆందోళన**

**పేద గిరిజనులు దుకాణాలు పెడితే దౌర్జన్యం ఏంటని నిలదీసిన వైనం**

**అదనపు కలెక్టర్ శ్రీజపై బడుగుల ఆగ్రహం**

**కాన్వాయి ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహణ**

**వర్షాకాలం పంట నష్టం, ఫిబ్రవరి పంట సాగు వద్దని ఆదేశం**

**చేసేదేమీ లేక దుకాణాలు పెడితే వాటిని కూడా కూలిస్తే ఎలా బ్రతికేదంటూ రైతుల ప్రశ్న**

**ఏటూర్‌నాగారం ఏఎస్పీ సంకీర్త్ హామీ ఇవ్వగా సర్దుమణిగిన గొడవ**

2 లో..

*మేడారం, ప్రభాతవార్త :*

పొట్టకూటి కోసం జాతరలో గుడిసెలు వేసుకుని సామాగ్రిని అమ్ముకుంటు న్నాము.. మాపై దౌర్జన్యాలు చేశారు .. మిషన్‌లతో కూలగొట్టి ధ్వంసం చేశారని పేద కుటుంబాలైన ఆదివాసీలు,బడుగులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుకు ఇరువైపులా షాపులు వేసుకున్న తమను ములుగు అదనపు

# తాలుమిర్చితో తల్లడిల్లుతున్న రైతన్న



వివరాలు 8లో..

- -భారీగా నష్టాలకు గురైన మిర్చి రైతులు
- -కొనుగోలుదారులు లేక కోల్డ్ స్టోరేజిలలో మగ్గుతున్న మిర్చిపంట

*నర్సంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

వాతావరణ పరిస్థితుల్లో, చీడపీడల ప్రభావమో, అధిక ఎరువులు, పురుగుమందుల వాడకమో తెలియదు కాని ఈ సంవత్సరం రైతులు పండించిన దొడ్డు మిర్చి చపాటా

# గుడిసెలు ధ్వంసం, వీధిన పడిన జీవనం

మొదటి పేజీ తరువాయి :

కలెక్టర్ శ్రీజ, డీపీవో వెంకయ్య దౌర్జన్యం చేశారని దుకాణదారులు ధ్వజమెత్తారు. మిషన్‌లతో కూలగొట్టి ధ్వంసం చేసిన సామాగ్రి తడికెలను దూరంగా విడిసి పాడేశారని, గ్రామపంచాయతీ కార్మికులు వాటిని తీసుకుని వెళ్ళి రోడ్డుపై గల ట్రాక్టర్‌లలో వేశారని, 100 నుండి 150 షాపుల వరకు ఉంటాయని, భక్తులకు కావాల్సిన సామాగ్రిని అమ్ముకోగా వచ్చిన పైసో, పరకో దగ్గర పెట్టుకున్నామని కాలే కడుపుతో ఉన్న మా కడుపులపై కొడుతున్నారని దుమ్మెత్తి పోసి ఈడ్చుకుంటూ శాపనార్థాలు పెట్ట సాగారు. మిషన్‌లకు అడ్డుతగిలిన వాళ్ళను దూరంగా పొమ్మని హెచ్చరించారని, గుడిసెలను ధ్వంసం చేయగా ఆ ప్రాంతం అంతా ఎడారిగా మారిం దని, మా ఉసురు తప్పకుండా తలుగు తుందని ఆదివాసీలు కన్నీటి పర్యంత మయ్యారు. ఆదివాసీ కుటుంబాలపైనే అధి కారులు కన్నె యడం ఏ మాత్రం బాలేదని అన్నారు. పరిస్థితి చెయ్యిదాటిపోయే విదంగా ఉండ దంతో ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్ కల్పించు కుని మీకు షాపులను తిరిగి వేయించే బాధ్యత నాది .. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆగ్రహంగా ఉన్న మహిళలు అంతా ధర్నాను విరమించి వెళ్ళిపోయారు.

**-వర్షాకాలం వరదలతో నష్టం .. ఇప్పుడేమో జాతరతో కష్టం**

ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేస్తే వర్షాల కారణంగా వరదలు వచ్చి పంటలు కొట్టుకు పోయాయని, రెండో పంట సాగు చేయవద్దని అధికారులు ఆదేశించారని, అప్పో సప్పో చేసి జాతరలో గుడిసెలు వేసుకున్నామని రైతులు పేర్కొన్నారు. భక్తులకు కావాల్సిన జాతర సామాగ్రిని అమ్ముకుంటూ ఉంటుండగా అధి కారులు వచ్చి షాపులు ఇక్కడ ఉండవద్దని, ఇది ప్రభుత్వ స్థలమని హెచ్చరించి అదనపు కలెక్టర్, డీపీవో గుడిసెలను కూల్చి వేయించారు. దీంతో మా బతుకులంతా రోడ్డున పడిందని, ఈ సామాగ్రిని అంతా తీసుకుని వెళ్లి ఎక్కడ వేసుకోవాలని ఆగ్రహించారు. ఈ షాపులను తొలగిస్తే ఏమి చేయాలి ... ఎక్కడికి వెళ్ళాలని ప్రశ్నించారు. మమ్మల్ని ఈ విధంగా గొడవలు పెడుతూ ఏడిపిస్తున్నారు. నిలువ నీడ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**-ప్రభుత్వ భూమి అని .. మమ్మల్ని వద్దన్నారు .. బయట వాళ్ళు వేస్తే వాళ్ళను వద్దనలేదేంటి ?**

ఇది ప్రభుత్వ భూమి అని మేడారం ఆదివాసీలమని వద్దన్నారు. పొరుగు గ్రామాల వ్యాపారులు పాకలు వేస్తే వాళ్లను ఎందుకు వద్దనలేదని అధికారులను ప్రశ్నించారు. ఇదెక్కడి న్యాయ మని దుకాణాల యజమానులు, మహిళలు ఆరోపించారు. విలేకర్లతో మాట్లాడుతూ .. ఈ విషయాన్ని ప్రస్తావించి ఒకటి, రెండు రోజుల్లో మంత్రి సీతక్క వస్తుందని ఆమె దృష్టికి తీసుకుని వెళ్ళి తమ గోడును వినిపించుకుంటామని అన్నారు. వారం రోజుల్లో మహాజాతర జరగబోతుంది. పైసో, పరకనో సంపాదించుకుందామనుకున్నామని, పిల్లా పాపలతో పూట గడవక వస్తులుంటున్నామని, ప్రతి సారి జాతర జరిగిన సందర్భంలో మాపైనే అధికారుల కన్ను మాపైనే ఉంటుందని వాపోయారు. ఐటీడీఏ కాంప్లెక్స్‌లు ఖాళీగా ఉంటున్నాయని, వాటిని వాడవచ్చు కదా .. లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేస్తూ గాలికి వదిలేస్తున్నారని ఆరోపించారు.

# బెల్ట్‌షాపులపై కొరడా..?

మొదటి పేజీ తరువాయి :

పోలీస్, ఎక్సైజ్‌శాఖలను ఆదేశించింది. ఈ నేపథ్యంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు కమిషనరేట్ పరిధిలోని బెల్ట్‌షాపులపై దాడులు చేస్తున్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ బెల్ట్‌షాపులను ప్రోత్సహించింది. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఖాజానా ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరు కావడంతో ఆయా మండలాల పరిధిలోని గ్రామాలు, తండాల్లో అనధికారక మద్యం షాపులను తెరిపించింది. దీంతో ఒక్కో గ్రామల్లో పదుల సంఖ్యలో బెల్ట్‌షాపులు వెలిశాయి. వైన్‌షాపుల్లో ఎమ్మార్పీకే మద్యం విక్రయించాలనే నిబంధన ఉండటంతో బెల్ట్‌షాపులు వారికి అదనపు ఆదాయాన్ని సమకూర్చాయి. దీంతో వైన్స్ యాజమాన్యాలు వారి వారి పరిధిలో ఇబ్బడిముబ్బడిగా బెల్ట్‌షాపులను ఏర్పాటు చేయించారు. సర్కార్ అనధికారిక ఆదేశాలకు తోడు, పోలీసులకు, ఎక్సైజ్‌శాఖ అధికారులకు నెలవారీగా ముడుపులు చెల్లించే వ్యవహారం ఉన్నందున బెల్ట్‌షాపులకు అడ్డూఅదుపు లేకుండా పోయింది. దీంతో గ్రామాల్లో మద్యం ఏరులై పారింది.

**టాస్క్‌ఫోర్స్ దూకుడు**

సర్కార్ ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు బెల్ట్‌షాపులపై వరుస దాడులకు దిగుతున్నారు. గత జనవరి మాసం ఆరంభం నుంచి కమిషనరేట్ పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలో పరిధిలోని మండలాలు, గ్రామాల్లో అనధికారికంగా నడుస్తున్న బెల్ట్‌షాపులపై కొరడా ఝుళిపిస్తున్నారు. వరంగల్ నగరంలోని మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శాకరాసికుంట బెల్ట్‌షాపుపై దాడిచేసిన టాస్క్‌ఫోర్స్ టీం రూ. 1 లక్ష 65 వేల మద్యం స్వాధీనం చేసుకుంది. అదే విధంగా ఏసీ రెడ్డినగర్‌లోని బెల్ట్‌షాపుపై దాడిచేసి రూ. 52 వేల మద్యం సీజ్ చేసింది. సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వడ్డేపల్లిలోని బెల్ట్‌షాపుపై దాడిచేసి రూ. 75 వేల లిక్కర్ స్వాధీనం చేసుకుంది. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తాటికొండ గ్రామంలోని బెల్ట్‌షాపు దాడిచేసి రూ 1 లక్ష 18 వేల మద్యం సీజ్ చేసింది.

**లోకల్ పోలీసుల చర్యలేవీ...?**

కమిషనరేట్ పరిధిలోని బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ టీం దాడులు చేస్తున్న క్రమంలో లోకల్ పోలీసులు ఎంత మాత్రం స్పందించని తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. బెల్ట్‌షాప్ నిర్వాహకుల నుంచి నెలవారీగా ముడుపులు పుచ్చుకుంటున్న కారణంగా ఏమీ పట్టనట్లు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. లోకల్ పోలీసులు బెల్ట్‌షాపు నిర్వాహకులను అలర్ట్ చేస్తున్నట్లు విమర్శలు వినవస్తున్నాయి. దీంతో ఇరువర్గాల మధ్య గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా స్థానిక పోలీసులు సైతం బెల్ట్‌షాపులను నియంత్రించడంలో చిత్తశుద్ధి ప్రదర్శించాలనే డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి.

## వరంగల్ అడిషనల్ కలెక్టర్‌గా ఆదిలక్ష్మి

*వరంగల్, ప్రభాతవార్త:*

వరంగల్ అడిషనల్ కలెక్టర్‌గా కె. ఆదిలక్ష్మిని నియమించారు. రెవెన్యూ శాఖలో పలువురు అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరి నవీన్‌మిట్టల్ బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్న స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ కె.ఆదిలక్ష్మిని వరంగల్ రెవిన్యూ అడిషనల్ కలెక్టర్‌గా నియమించారు. జరగనున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా వరంగల్ కలెక్టరేట్ తహసీల్దార్ కేడర్లో పనిచేస్తున్న ఇద్దరు పర్యవేక్షకులు జగదీశ్వర్‌ను భద్రాద్రి కొత్తగూడం జిల్లాకు, సదానందంను ములుగు జిల్లాకు బదిలీ చేశారు. ఇద్దరు తహ సీల్దార్లు మంజూలల జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి వరంగల్ జిల్లాకు, చంద్రశేఖర్ భద్రాద్రి కొత్తగూడం జిల్లా నుంచి వరంగల్ జిల్లాకు బదిలీ అయ్యారు.

## బీబీనగర్ నూతన ఎస్ఐగా ఎన్.రమేష్ బాధ్యతల స్వీకరణ

*బీబీనగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

బీబీనగర్ మండల నూతన ఎస్ఐగా ఎన్.రమేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ యుగేందర్ బదిలీపై పోచారం ఐటి కారిడార్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై బీబీనగర్‌కు రమేష్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు తమకు సహకరించాలన్నారు. చట్టాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# సంక్షేమానికి పెద్దపీట రాష్ట్ర బడ్జెట్

మొదటి పేజీ తరువాయి :

మూసి రివర్ ఫ్లాంట్‌కు 1000 కోట్లు, వ్యవసాయ శాఖకు 19746 కోట్లు, ఎస్సీ, ఎస్టీ, గురుకుల భవన నిర్మాణాల కోసం రూ.1250 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.21874 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి 13013 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ.2262 కోట్లు, బీసీ సంక్షేమం, బీసీ గురుకుల భవనాల నిర్మాణం కోసం 1546 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.8000 కోట్లు, విద్యారంగానికి రూ.21389 కోట్లు, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు 500 కోట్లు, తెలంగాణలో ఉన్న వివిధ యూని వర్సిటీల సదుపాయాల కోసం రూ.500 కోట్లు, వైద్యరంగానికి 11500 కోట్లు, విద్యుత్ గృహ జ్యోతికి రూ.2418 కోట్లు, విద్యుత్ సంస్థలకు 16825 కోట్లు, గృహ నిర్మాణానికి 7740 కోట్లు, నీటి పారుదల శాఖకు రూ.28024 కోట్లు కేటాయించారు. కాగా ఇట్టి బడ్జెట్ తెలంగాణ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశారని కాంగ్రెస్ వర్గాలు భావిస్తుండగా ప్రతిపక్షాలు మాత్రం ఇవి అంకెల గారెడి బడ్జెట్ అని కాగా రాజకీయ చైతన్యం కలిగిన ఓరుగల్లు వాసులు రాష్ట్ర బడ్జెట్‌పై భిన్నస్వరాలు వినిపిస్తున్నారు.



**-కూరపాటి వెంకటనారాయణ (తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్రఛైర్మన్).....**


2024-25 తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ప్రస్తుత రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సమన్వయం చేసి బడ్జెట్ నిధులను కేటాయించడం జరిగింది. ఆరు గ్యారంటీలకు 53వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. సామాజిక, సంక్షేమం, వ్యవసాయం, విద్య, వైద్య రంగాలను గృహ నిర్మాణం విద్యకు వైద్యానికి కేటాయింపులు పెంచడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు భ్రమలు కల్పించకుండా కృత్రిమ కేటాయింపులు చేసి ప్రజలను మోసగించకుండా రెండు లక్షల 75వేల కోట్ల రూపాయల బడ్జెట్ సమర్పించిన విషయం గమనిం చాలన్నారు.



**-డా.తిరునహరి శేషు(అర్థశాస్త్ర అధ్యాపకులు కాకతీయ విశ్వవిద్యాలయం)....**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ సంక్షేమం దిశగా తొలి అడుగులు వేసినట్లుగానే భావించాలి బడ్జెట్లో ఆరు గ్యారంటీలకే 53,196 కోట్లు కేటాయించడం బాగున్న విద్యారంగానికి వ్యవసాయ రంగానికి మరిన్ని నిధులు కేటాయించి ఉంటే బాగుండేది. గ్రామీణ అభివృద్ధికి, నీటిపారుదల రంగానికి కేటా యింపులు పెంచటాన్ని ఆహ్వానిస్తున్నాం బడ్జెట్ నిదులు పన్నుల ద్వారా అప్పుల ద్వారా లక్ష 97 వేల కోట్ల రూపాయల సమకూర్చుకోవాలనే నిర్ణయం వలన భవిష్యత్తులో ప్రజలపై భారం పడే అవకాశం లేకపోలేదు. బడ్జెట్‌లో అభివృద్ధి సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేయాలనే ప్రయత్నం ఆహ్వానించదగినదే.





**-చింతకింది కుమారస్వామి బీసీ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు....**

తెలంగాణ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో 54 శాతం ఉన్న బీసీలకు బడ్జెట్లో కేటాయింపులు తగ్గినట్లు లేవు. విద్య, వైద్యం రంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయింపులు చేయాల్సి ఉంది. సంక్షేమ పథకాలకు బీపీఎల్ నిర్ధారణ చేసి ఖర్చులు చేయాలి. దుబారా తగ్గించాలి. ముఖ్యమంత్రి ఎమ్మెల్యేల జీతభత్యాలపై సమీక్ష చేయాలి. దేశంలో మిగతా రాష్ట్రాలలో ఉన్న విధంగా జీతభత్యాలు నిర్ణయించాలి. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపైన సంపూర్ణ విచారణ చేసి, అవినీతి సమ్మును రికవరీ చేయాలి. ఎంతటి వారైనా చట్టప్రకారం శిక్షలు ఉండాలి

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి





**మరిపెడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్త**

అత్తవారింటికి వెళ్లి తిరిగి వస్తూ ప్రమాదవశాత్తు రోడ్డుప్రమాధంలో మృతిచెందిన వవిషాదకర సంఘటన మండలంలోని బుర్హాన్‌పురం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద శనివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు, ఎస్సై తాహెర్‌బాబా తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గుండెపూడి గ్రామానికి చెందిన బాధావత్ శంకర్(28) ద్విచక్ర వాహనంపై తన అత్తగారైన సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం మద్దిరాల గ్రామంలో తన భార్య, కుమారున్ని దించి తిరుగు ప్రయాణంలో బుర్హాన్‌పురం గ్రామ శివారు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంకు రాగానే మరిపెడలోని ఎస్.వి.యం ప్రైవేట్ స్కూల్ బస్ పిల్లలను తీసుకరావడానికి తానంచర్ల వెళ్తున్న క్రమంలో ద్విచక్ర వాహనాన్ని బస్సు ఢీకొనడంతో శంకర్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి బార్య, కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస ్టమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియ ా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక దర్యాప్తు చేస్తున్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి



**మరిపెడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్త**

ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఒ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని పురుషోత్తమాయగూడెం గ్రామ సమీపంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, మరిపెడ ఎస్సై తాహెర్‌బాబా తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తండ ధర్మారం గ్రామానికి చెందిన మద్దోజు నరేష్(35) ద్విచక్ర వాహనంపై తన వ్యక్తిగత పనుల నిమిత్తం బంగ్లాకు వచ్చి తిరిగి ధర్మారం వెళ్తున్న క్రమంలో పురుషోత్తమాయగూడెం స్టేజి సమీపాన ప్రధాన రహదారిపై ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం హైదర్‌సాయిపేట గ్రామానికి చెందిన దాసరి మహేందర్, గుగులోతు మంగిలాల్‌లు మహబూబాబాద్ నుండి మరిపెడకు వస్తున్న క్రమంలో రెండు బైకులు ఢీకొనడంతో మద్దోజు నరేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. మహేందర్, మంగిలాల్‌ల పరిస్థితి విషమంగా ఉండడంతో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి మరిపెడ పోలీసులు చేరుకొని ప్రాథమిక దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతి



**మహాముత్తారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన గంద్ర కిషన్ రావు అనే యువరైతు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం..మృతుడు కిషన్ రావు తన వరి పొలానికి నీరు పెట్టుటకు వారి వ్యవసాయ బావిలోని మోటారుకు విద్యుత్ కనెక్షన్ ఇస్తుండగా ప్రమాదవశాత్తు వైరు తగిలి షాక్‌కు గురై పొలంలోనే మృతిచెందినట్లు తెలిపారు. కండ్లముందు తిరిగిన యువకుడు ఆకస్మాత్తుగా విద్యుత్ షాక్‌కు గురై మృత్యువాత పడడంతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. సంఘటన స్థలానికి చేరుకున్న మహాముత్తారం పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మహదేవపూర్ సామాజిక వైద్యశాలకు తరలించారు.

## దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో పాల్గొనాలి

**హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బ ంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు శీలం శ్రీను, వ్య.కా.సంఘం జిల్లా అధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్‌లు అన్నారు. సమ్మెను జయప్రదం చేయాలని శనివారం హుజూర్‌నగర్ మండలం కరక్కాయలగూడెంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సతీష్‌కు సమ్మె నోటీస్ ఇచ్చారు. గ్రామ పంచాయితీ కార్మికులను కలిసి సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. నాయకులు శీలం శ్రీను, పోసనబోయిన హుస్సేన్‌లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ప్రజా వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు అయోధ్యలో రామాలయం ముందుకు తీసుకువచి ్చ రాముడిని రాజకీయాల్లోకి లాగి మతంపేరిట ఓట్లు దండుకోవాలని చూస్తుందని ఆయన విమర్శించారు. కే ంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక స్కీం వర్కర్స్ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న జరుగు జాతీయ కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బ ందకార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, విఏవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయితీ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

**నర్సంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

మండలంలోని ముత్తోజిపేట గ్రామంలో పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు సిఐ పి.రమణమూర్తి తెలిపారు. గ్రామంలోని బొడ్రాయివద్ద కీసరి శ్రీను అనే ఇంట్లో పేకాట ఆడుతుండగా, ఎండి అఖిల్‌పాషా, గోదారిసదానందం, నంద్యాల సుధాకర్, ఎండి. అక్బర్‌పాషా, కీసరి రవీందర్‌లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు రూ.1640 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడులలో సిబ్బంది రమేష్, శ్రీనివాస్, రవి, జగన్నాథం, చిరంజీవిలు పాల్గొన్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణి

**మోతె,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బుర్కచర్ల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 50మంది విద్యార్థులకు శనివారం ధానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోల్‌తండా ప్రధానోపాద్యాయులు సంకర సురేష్ ఆధ్వర్యంలో నోట్‌పుస్తకాలు పంపిణి చేశారు. సింహాద్రి, ఎన్.రాము, ఎండి మజీద్,తదితరులు పాల్గొన్నారు




## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

**కాటారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలోని హాస్టల్‌లో పని చేస్తున్న పి.అనూష అనే వర్కర్ యొక్క మొబైల్ ఫోన్‌ను శనివారం పోగొట్టుకుంది. కాగా తాను వెంటనే కాటారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో వెనువెంటనే స్పందించారు. హెడ్ కానిస్టేబుల్ జి.భూమయ్య టీం ఉమెన్ కానిస్టేబుళ్ల కోమలత, స్వాతిలు వెళ్లి నూతన టెక్నాలజీ సహాయంతో లోకేషన్ ఆధారంగా పొగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను వెతికి దొరకబట్టారు. వెంటనే అనూషకు తనకు సంబంధించిన మొబైల్ ఫోన్‌ను అప్పగించారు. కాగా అనూష పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది. ఈసందర్భంగా పోలీసుల సేవలను పలువురు అభినందిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**తరిగొప్పుల, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :**



గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒ వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి తరిగొప్పుల మండలంలో జరిగింది. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బొంతగట్టు నాగారం గ్రామానికిచెందిన సుంకరి బాలయ ్య(57) వ్యక్తిగత పనుల నిమిత్తం సాయంత్రం బొత్తలపర్రె గ్రామానికి వెళ్లి స్వగ్రామానికి తిరిగి వస్తున్న క్రమంలో హుస్నా బాద్-జనగామ ప్రధాన రహదారి పై ఏడు పోచమ్మల గుడి కూడలి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడిన సుంకరి బాలయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసు కున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి మృతదేహాన్ని జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. శనివారం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## అప్పల బాదతో రైతు ఆత్మహత్య

**దుగ్గొండి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**



శారీరకంగా ఆరోగ్య సమస్యలు, పెళ్లి ఈడుకు వచ్చిన కూతురు వివాహం ఎలా చేయాలో దిగులు చెంది పంట దిగుబడులు రాకపోవడంతో రైతు అల్లపు బుచ్చయ్య(59) బలవన్మరణానికి పాల్పడ్డ సంఘటన దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో జరిగింది. శనివారం మృతిచెందిన రైతు కుమారుడు అల్లెపు మహేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తిమ్మంపేట గ్రామానికి చెందిన అల్లెపు బుచ్చయ్య తనకున్న భూమితో పాటు కొంత భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం సాగు చేయగా పంటల దిగుబడి రాక పెట్టిన పెట్టుబడులు రాకపోవడంతో మానసికంగా కలత చెంది అప్పులు తీర్చే మార్గం కానరాక క్రిమీ సంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు దుగ్గొండి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తమకున్న భూమితో పాటు అప్పులు కాగా అప్పుతీర్చే మార్గం కానరాకపోవడంతో కూతురు వివాహం ఎలా చేయాలనే బెంగతో శరీరంలో కాల్లనొప్పులు బాదించగా, సమస్యల సుడిగుండంలో చిక్కి శుక్రవారం రాత్రి క్రిమీసంహారక మందు తాగి శనివారం మృతిచెందినట్లు మృతుడి కుమారుడు మహేందర్ పోలీసులు తెలిపిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు

**-పర్యవేక్షించిన ప్రత్యేకాధికారులు**

**-సైడ్ డ్రైన్స్ పూడిక తీత, చెత్త తొలగింపు, దోమల నివారణకు ఫాగింగ్**

కాటారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలలో భాగంగా శనివారం గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, తాసీల్దార్ ఆర్.నాగరాజు, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్యలు మండలంలోని విలాసాగర్, గంగారం, రేగులగూడెం, ధన్వాడ గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులను గ్రామ పంచాయతీ సిబ్బందిచే చేపించారు. గ్రామ పంచాయతీల పరిధిలోని సైడ్ డ్రైన్స్ పూడిక తీయడం, చెత్తను తొలగించడం, పిచ్చి మొక్కలను తొలగించుట, దోమల నివారణకు ఫాగింగ్‌ను చేయాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ప్రత్యేకాధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు బీరెల్లి కరుణాకర్, ఈర్నాల ఉమాదేవి, క్రష్ణవేణి, సునీత, అంగన్ వాడీ టీచర్లు శ్రీలత, రజిత, ఆశావర్కర్లు సంధ్యారాణి, విఓఏ శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యతతో రాజీ లేకుండా నిర్మాణాలు చేపట్టాలి

**-పునరావాస కాలనీని పరిశీలించిన ఆర్డీఓ**

మల్హర్‌రావు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఉపరితల బొగ్గు గనుల కోసం ఇండ్లు కోల్పయిన కాపురం, తాడిచర్ల గ్రామస్థుల కోసం నిర్మిస్తున్న పునరావాస కాలనీని శనివారం భూపాలపల్లి ఆర్డీఓ రమాదేవి పరిశీలించారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ..ప్రజా ప్రయోజనం కోసం భూములు, ఇండ్లు త్యాగం చేసిన ప్రజలకు మెరుగైన నాణ్యమైన పునరావాసం కల్పించాలని, నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌అండ్ఆర్ స్థలంలో విద్యుత్, రోడ్లు, డ్రైనేజీలు, నీటి సరఫరా వ్యవస్థను, భవనాలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ పి.శ్రీనివాస్, గిర్దావరి సరిత, జెన్‌కో అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో 50మంది కూలీలు తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలి

**-మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

మహాముత్తారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ప్రతి గ్రామంలో 50మంది కూలీలు తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలని మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. శనివారం ఉదయం పంచాయతీరాజ్ కమీషనర్ జిల్లా కలెక్టర్లతో జరిపిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రతి గ్రామంలో రోజూ 50మందికి తగ్గకుండా కూలీలు రాకుంటే సంబంధిత యంపిడిఓ, యంపిఓ, ఏపిఓ, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిపారు. కావున మడంల పరిధిలో నేటి నుండి 50మంది కన్న తక్కువ కూలీలు వచ్చిన పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష జరిపి ప్రతి గ్రామంలో ఉదయం కూలీలతో మాట్లాడి రేపటి నుంచి పనికి వచ్చేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో యంపిఓ యం.శ్రీనివాస్ రావు, ఏపిఓ మోరె కుమార స్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మా గ్రామానికి ఎర్రబస్సు సౌకర్యం కల్పించండి

నల్లబెల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మా కొండాపూర్ గ్రామానికి ఎర్రబస్సు సౌకర్యం కల్పించాలని గ్రామంలో ఉన్న విద్యుత్ వైర్లు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యుత్ సిబ్బంది సహకారంతో ఎత్తుకు వైర్లను గ్రామస్తులు అమర్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా తమ కొండాపూర్ గ్రామానికి ఎర్రబస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని దీనికి సంబందించి ఆర్టీసి అధికారులకు విన్నవించుకుంటే వారు ఇదే గ్రామంలో విద్యుత్ వైర్లు బస్సులకు తాకే విధంగా ఉండటం చేత ఇబ్బందులను ఎదుర్కొన్నామని విద్యుత్ వైర్లను ఎత్తుగా భిగిస్తేనే ఈ గ్రామానికి బస్సు వస్తుందని పేర్కొనడంతో గ్రామస్తులు రాజకీయాలకు అతీతంగా ఏకమై విద్యుత్ శాఖ సిబ్బంది సహకారంతో గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గుండా విద్యుత్ వైర్లను శనివారం ఎత్తుగా భిగించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఇకనైనా మా గ్రామానికి ఆర్టీసి ఎర్ర బస్సు వచ్చేలా చూడాలని ప్రభుత్వంతో పాటు ఆర్టీసి అధికారులు కోరారు. అనంతరం గ్రామస్తులు విద్యుత్ అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానికులు గువ్వ రాజు, పాల్‌మూర్తి, శివ, రాజేష్, శివకుమార్, కడియాల మనోహర్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు పత్రాల పరిశీలన వేగవంతం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ మండలంలో వేగవంతంగా సాగుతుంది. మేరకు వరంగల్ డీపీవో కల్పన మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ మండలంలోని ఉప్పరపల్లి, చెన్నారావుపేట, అమీనాబాద్ తదితర గ్రామాలను సందర్శించారు. ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా సబ్సిడీ గ్యాస్ మంజూరి కోసం గ్రామాల వారిగా వచ్చిన దరఖాస్తులను అంగన్‌వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు జిల్లా స్థాయి అధికారులు శనివారం ఈ ప్రక్రియను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తు ఫారంలో చూపిన వివరాలన్నింటిని నిశితంగా పరిశీలించారన్నారు. ఏ ఒక్కటి కూడా తప్పిదాలు లేకుండా చూడాలన్నారు. సాధ్యమైనంత మేరా ఇట్టి ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎంపివో శ్రీధర్‌రాజు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రాజేందర్, రాజు, షకీల్, సురేష్ తదితరులు ఉన్నారు.

## జయముఖిలో ఇంజనీరింగ్‌లో ముగిసిన స్టూడెంట్ ఎనేబుల్మెంట్

చెన్నారావుపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

స్థానిక ముగ్దుంపురం జయముఖి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐసీటి అకాడమీ, పేపాల్ ఆధ్వర్యంలో మూడు వారాలుగా నిర్వహించిన హ్యాండ్స్ హాన్‌ప్రోగ్రాం శనివారం ఘనంగా ముగిసింది. ఈ హ్యాండ్ హాన్‌ప్రోగ్రాం విద్యలో ఐసీటి యొక్క ఏకీకరణలోని వివిధ సమస్యల గురించి విద్యార్థులకు క్లుప్తంగా పవర్ బీఐ, స్టాఫ్ స్కిల్స్‌ని పవన్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరిస్తూ, విద్యార్థులకు వచ్చిన సందేహాలకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వీ.జానకి, కళాశాల ప్రెసిడెంట్ సీహెచ్ నర్సింహారెడ్డి, కళాశాల డైరెక్టర్ సీహెచ్ వాహినిదేవి, కళాశాల యాజమాన్యం జీ.శంకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, డా.పి.శ్రీనివాసరావు, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా.ఈ. శ్రీరాం, పవర్ బి. ట్రైనర్ మల్లికార్జున, మాధవేంద్రసింగ్, ఫ్రీలన్ అండ్ స్టాఫ్ స్కిల్ ట్రైనర్ బి.సురేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

మహాముత్తారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త




జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయి ప్రతిభ పోటీలను మహాముత్తారం జడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించారు. పోటీల్లో భాగంగా ఉపన్యాసం, పాటలు, పెయింటింగ్, కవిత్వం నాలుగు విభాగాల్లో మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. పాటల పోటీల్లో ములుగుపల్లి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన సిహెచ్ సౌజన్య, కవిత్వం విభాగంలో మహాముత్తారం జడ్పీహెచ్ఎస్ నుండి గణేష్, పెయింటింగ్ విభాగంలో ములుగుపల్లి జడ్పీహెచ్ఎస్ నుండి బి.శివ గ్రీష్మ, ఉపన్యాస పోటీల్లో మహాముత్తారం కేజీబివి నుండి టి.స్పందనలు ప్రథమ స్థానంలో నిలిచారు. వీరు జిల్లా స్థాయిలో జరిగే ప్రతిభ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల వచ్చిన ఉపాధ్యాయులు, మండల లెవల్ సైన్స్ ఆఫీసర్ హెచ్ దేవ్‌సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండలంలోని బల్వంత పురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో సకినాల జైపాల్ మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని శనివారం నర్సంపేట డివిజన్ మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూస సుదర్శన్‌పటేల్ పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శలో నల్లబెల్లి మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు కస్తూరి రవీందర్, కొలగాని రామారావు, మధుకర్, కూస రాజయ్య, నాగరాజు, పాణి, సకినాల వేణు, నరేష్, మహేష్ పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న లబ్ధిదారుల వివరాలు యాప్‌లో నమోదుచేయాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**



*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో గృహజ్యోతి పథకంలో గ్యాస్‌సబ్సిడీ కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారుల అసంపూర్ణంగా ఉన్న వివరాలు వేగవంతంగా యాప్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. శనివారం గృహజ్యోతి పథకంలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులలో తప్పిన సమాచారాన్ని ప్రజల నుంచి సేకరిస్తున్న తీరును వరంగల్ నగరంలోని 33డివిజన్ శాంతినగర్‌లోని మహాత్మాగాంధీ కమ్యునిటి హాల్‌లో, 34డివిజన్ శివనగర్‌లోని కార్మిక సంఘ భవనంలో కలెక్టర్ పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఆర్పీలు, మెప్మా సిబ్బంది, అంగన్‌వాడీ, ఐకేపీ సిబ్బందికి పలుసూచనలు చేశారు. సమాచారం సవరించడానికి రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఒక్కరోజే గడువు ఇవ్వగా ఇచ్చిన క్రమంలో ఆర్పీలు, అంగన్‌వాడీ,ఆశా, మెప్మా సిబ్బంది అధికారులు మండలంలోని ఆయా కమ్యునిటి భవన్‌లు, ముఖ్యకూడళ్లలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమాచారాన్ని నమోదు చేసుకోవడమే కాకుండా ఫోన్ల దానరా కూడా సమాచారాన్ని సేకరిస్తూ ప్రభుత్వం సూచించిన యాప్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించి అధికారుల నుంచి ఫోనన రాగానే గ్యాస్ సంబంధిత సమగ్ర సమాచారం అందించడం కానీ అట్టినంబర్‌కు వాట్సప్ ద్వారా గ్యాస్ కన్స్యూమర్ నంబర్, గ్యాస్ కంపెనీ పేరును తెలియచేయాల్సిందిగా కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శివప్రసాద్‌రెడ్డి, సూపర్వైజింగ్ అధికారి ఎఈ హబీబ్, ఆర్‌పీలు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలెండర్ సమాచార నమోదులో పారదర్శకత అవసరం

**-బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధికాగుప్తా**

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో ఇంజనీరింగ్,శానిటేషన్, మెప్మా, అంగన్‌వాడీ సిబ్బందితో అభయహస్తం గ్యారంటీ పథకాల అమలులో భాగంగా ప్రభుత్వం లబ్ధిదారులకు గృహలక్ష్మీ పథకంలో భాగంగా రూ.500లకే సబ్సిడీ గ్యాస్‌సిలిండర్లు అందచేయడానికి సంకల్పించిన తరుణంలో సంబంధిత సమాచార నమోదు ఒకేరోజులో పూర్తి చేయాలన్న ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్‌చార్జి కమిషనర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఇన్‌చార్జి కమిషనర్ మాట్లాడుతూ సమాచార నమోదులో ఆర్‌పీలు, అంగన్‌వాడీలు నిబద్దత పాటించాలని, రేషన్‌కార్డు ప్రామాణికంగా గ్యాస్ కంజ్యూమర్ నంబర్, ఏజెన్సీపేరు మాత్రమే నమోదు చేయాలని, క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అధికారులు, సూపర్‌విజన్ చేస్తారని, సమాచార నమోదులో ఏమైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని సాధిస్తారని ఇన్‌చార్జి కమిషనర్ ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, సీఎంహెచ్‌వో డా.రాజేష్, డిప్యూటీ కమిషనర్‌లు రవీందర్, కృష్ణారెడ్డి, టీపీఆర్వోరాజేష్‌కుమార్, టీఎంసీ రమేష్ పాల్గొన్నారు.



## జీటీఏ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులకు సన్మానం

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*




ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం (జీటీఏ) ఆధ్వర్యంలో మట్టేవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులందరిని ఘనంగా సన్మానించారు. శనివారం ఈ కార్యక్రమం వరంగల్‌జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి ప్రకాష్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్, హన్మకొండ జిల్లా విద్యాశాఖ అధికారులు వాసంతి, అబ్దుల్ హై పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషిచేయాలని, తమవంతుగా విదాయర్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు విధిగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి మేరోజు బ్రహ్మచారి, రాష్ట్ర కోశాధికారి నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గంరవి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు గుజ్జ వెంకటేశం, వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు పోరెడ్డి బుచ్చిరెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పరమేశ్వర్, వీరచారి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షురాలు కన్నం అరుణ, ఉపాధ్యక్షురాలు మాధవి, కార్యదర్శి సులోచన అధికసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో

# విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

**-ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున**

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున అన్నారు.శనివారం పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నది.ఈ సమావేశాలలో బడ్జెట్ కేటాయింపుల్లో ప్రభుత్వ విద్య బలోపేతం కొరకు విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యాను కాపాడాలని కోరారు. యూనివర్శిటీల బలోపేతం కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. హాస్టల్‌లో మౌలిక సదుపాయాలు కల్పించి మెస్ చార్జీలు,కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి,పెండింగ్లో ఉన్న వేల కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలన్నారు. విద్యాశాఖ మంత్రిని నియమించాల న్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలను రద్దు చేయాలి,ఉన్న వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 నిలిపివేస్తూ అసెంబ్లీ తీర్మానం చేయాలన్నారు. విద్యా సంస్థలల్లో మత బోధనలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.






## నేడు తూర్పు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

*ప్రభాతవార్త-కరీమాబాద్:*

నేడు తూర్పు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఆధ్వర్యంలో జరుగుతుందని 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి తెలిపారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేముల ప్రశాంత్ రెడ్డి హాజరవుతున్నారు.కావున మన 34వ డివిజన్ నుండి మహిళలు, యూత్ సభ్యులు, వివిధ సంఘాలు మరియు కమిటీలు, కార్యకర్తలు, డివిజన్లోని ప్రతి ఒక్కరూ పాల్గొనాల్సిందిగా కోరారు.ఈ సమావేశం స్థలం మహేశ్వర గార్డెన్స్(రాధాకృష్ణ గార్డెన్స్) ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఆయన తెలిపారు.

## బూత్‌స్థాయిలో బీజేపీ పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యం

**-పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలి**

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ జిల్లాలో ప్రతీ బూత్‌స్థాయిలో బీజేపీ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా కృషి చేస్తామని వరంగల్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. శనివారం ధర్మారంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బూత్ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా అధ్యక్షులు రవికుమార్ పాల్గొని బూత్ సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించి పార్టీ పటిష్టతకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై మాట్లాడారు. ప్రతీ ఇంటికి కేంద్ర ప్రభుత్వ ఫలాలు అందేలా నవభారత నిర్మాణంకోసం పనిచేస్తున్న ప్రధాని మోడీ రుణం తీర్చేలా పనిచేయాలన్నారు. పేదల గడపల్లో నాటి రామరాజ్యం వచ్చేలా దేశ భవిష్యత్‌కు బంగారు బాట వేసేందుకు ప్రతీ ఒక్కరు బీజేపీలో చేరాలని రవికుమార్ పిలుపునిచ్చారు. మోడీ సర్కార్ ప్రవేశ పెట్టిన అనేక పథకాలను బూత్‌స్థాయిలో ప్రతీ గడపకు చేరేలా ప్రతీ కార్యకర్త సైనికుడివలె పనిచేయాలని కోరారు. ఈనెల 11నుంచి 26తేదీ వరకు జరిగే ఈ సమ్మేళన కార్యక్రమంలో బూత్‌స్థాయిలోపార్టీని పటిష్టం చేసేందుకు ప్రతీ బూత్ నుంచి ఐదుగురిని పార్టీలో చేర్పించాలన్నారు. పార్టీ బాధ్యతలు కేటాయించిన వారు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలని ఇందుకోసం ప్రతీ బీజేపీ నాయకుడు, కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. మోడీ ఓరుగల్లు జిల్లాకు ఎన్నో పథకాలు కేటాయించారని, ఆయనకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండుపార్లమెంట్ సీట్లను కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, రత్నం సతీష్ షా, ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, రేసు శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్లు వడ్డేపల్లి నరసింహులు, ముత్తిరెడ్డి కేశవరెడ్డి, ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థులు డా.కాళీప్రసాద్‌రావు, కంభంపాటి పుల్లారావు, ఎస్సీమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బన్న ప్రభాకర్, నర్సంపేట పట్టణ అద్యక్షులు బాల్నె జగన్, బీజేపీ నాయకులు రాణాప్రతాప్‌రెడ్డి, ఓబీసీ మోర్చ అధ్యక్షులు కందిమల్ల మహేష్, మహిళా మోర్చ అధ్యక్షురాలు యువమోర్చ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన మంత్రి విశ్వకర్మ నిధులు విడుదల చేయాలి

### జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాశిరెడ్డి సాంబశివారెడ్డి

*మంగపేట ఫిబ్రవరి10, ప్రభాతవార్త*



ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం క్రింద ములుగు జిల్లాలో ఇప్పటి వరకు ధరఖాస్తు చేసుకున్న చేతి వృత్తి లబ్ధిదారులను గుర్తించి అరువైన వారందరికీ మొదటి విడత ఆర్థిక సహాయం 1లక్ష రూపాయలు బ్యాంకు నుండి మంజూరు చేయాలని, ప్రతీ లబ్ధిదారునికి రూపాయలు 15వేల విలువ గల పనిముట్లను ఉచితంగా పంపిణీ చేయాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాశిరెడ్డి సాంబశివారెడ్డి పరి శ్రమల శాఖా అధికారులను కోరారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం ఒక్క రోజు శిక్షణా అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా నుండి కేవలం 2వేల ధరఖాస్తు వచ్చాయని కొత్తగా ఇంకా నమోదు కావాల్సిన వారికి కామన్ సర్వీస్ సెంటర్‌లో సాంకేతిక సమస్యలు రావడంతో లబ్ధి దారుల నమోదు కార్యక్రమం ఆలస్యంగా సాగుతుందని ఆయన ఆధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. దీనికి సంబందిత అధికారులు సమస్యలను పరిష్కరించాలని కోరారు. లబ్ధి దారులకు ఋణాలు ఇప్పించాలని కోరారు. సాంబశివారెడ్డికి అధికారులు పుష్పగుచ్చం, జ్ఞాపికతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంఎస్ఎం అస్టెంట్ డైరెక్టర్ శివరాంప్రసాద్, పరిశ్రమ శాఖా మేనేజర్ తుల రవి, బీసీ కార్పోరేషన్ అధికారి లక్ష్మణ్, చేతివృత్తుల ఆర్గనైజేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జ్వాలా ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ బెల్

### అవగాహన కల్పించిన జ్వాలా ట్రస్ట్ బృంధం

*మంగపేట ఫిబ్రవరి10, ప్రభాతవార్త,*



మంగపేట మండలంలోని జెడ్‌పీహెచ్ఎస్ హై స్కూల్‌లో జ్వాలా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం విధ్యార్థులకు వాటర్ బెల్ కార్యక్రమం గురించి అవగాహన కల్గించడం జరిగింది. ఈకార్యక్రమంలో జ్వాలా ట్రస్ట్ వారు వివరాలను జ్వాలా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ మాట్లాడుతూ ప్రతీ స్కూల్ సమయానికి వాటర్ త్రాగకుండా చాలా మంది విధ్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, స్కూల్‌లో వాటర్ కోసం ఉపాధ్యాయులను అడగాలంటే విధ్యార్థులు బయపడుతారని దానిలో అవగాహన కల్పించడానికే వాటర్ బెల్ కార్యక్రమం అనానన్రు. వాటర్ బెల్ కార్యక్రమం అంటే స్కూల్‌లో పిల్లలు సక్రమంగా సమయానికి వాటర్ త్రాగేలా చేయడమే వాటర్‌బెల్ అన్నారు. విధ్యార్థులు సమయానికి వాటర్ త్రాగక పోవడం వలన అనారోగ్యానికి గురవుతున్నారని కావున ఉదయం ఒక వాటర్ బెల్ కొట్టి పిల్లలు అందరూ వాటర్ త్రాగాలని విధ్యార్థులకు సూచించారు ఈరోజు నుండి వాటర్ బెల్ కార్యక్రమాన్ని మంగపేట హై స్కూల్‌లో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు అమలు చేశారు. ఈకార్యక్రమానికి సహకరించిన ఎంఇఓ, స్కూల్ హెడ్ మాస్టర్ పోదెం మేనక, ఉపాధ్యాయ బృంధానికి జ్వాలా యూత్ బృంధం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ చైర్మెన్ కోడెల నరేష్, వైస్ చైర్మెన్ పుల్లంశెట్టి అజయ్ గౌరవ సలహాదారులు కొలగట్ల నరేష్‌రెడ్డి, సయ్యద్‌బాబా, వెంకట్‌రెడ్డి, ఎంపీపీఎస్ హెడ్ మాస్టర్ తల్లాడి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### ఎరుకల సంఘం వరంగల్ అధ్యక్షులు మనుపాటి రమేష్
### ఎరుకల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు కేతిరి భిక్షపతి

*ములుగు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :*



ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామంలో వారసత్వంగా వచ్చిన భూమిని తప్పుడు పత్రాలతో పట్టా చేయించుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఎరుకల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు మనుపాటి రమేష్, ములుగు జిల్లా అధ్యక్షులు కేతిరి భిక్షపతి అన్నారు. తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు ఆదేశాలతో బాధితుడు కూరాకుల మొగిలి కుటుంబాన్ని కలిసిన అనంతరం వారు మాట్లాడుతూ వారసత్వంగా వచ్చిన భూమిని కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి పట్టాగా మార్చుకున్నారని అన్నారు. బ్రతుకుదెరువు కోసం వలస పోయిన మొగిలి భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై అందుకు సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై మంత్రి సీతక్క తో పాటు రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం వరంగల్ ఉపాధ్యక్షులు భూనాద్రి రంజిత్ కుమార్, ఆత్మకూరు మండల అధ్యక్షులు దుగ్యాల శ్రీనివాస్, రాజగోపాల్, ములుగు మహిళా అధ్యక్షురాలు పాలకుర్తి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ విక్రయిస్తున్న దుకాణాలు సీజ్

### -ప్లాస్టిక్ సామాగ్రి విక్రయించే దుకాణదారులకు రూ.1.03లక్షల జరిమానా

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోగల పిన్నవరి వీధి, ఓల్డ్‌బీట్ బజార్ ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయిస్తున్న ఎనిమిది దుకాణాలపై బల్దియా అధికారులు, సిబ్బంది కలిసి శనివారం దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా ప్లాస్టిక్ విక్రయించే దుకాణాల నుంచి ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ప్లాస్టిక్ విక్రయిస్తున్న విక్రయదారులకు 1లక్ష 3వేల జరిమానా విధించి అట్టి దుకాణాలను సీజ్‌చేసి ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజేష్ తెలిపారు. భవిష్యత్‌లో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్లు సాంబయ్య, నరేందర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్‌రెడ్డి, జవాన్లు పాల్గొన్నారు.






# ఏబీసీడీ వర్గీకరణకు పోరాటం

### సుదీర్ఘ పోరాటంలో మాదిగలకు న్యాయం

*మంగపేట ఫిబ్రవరి10, ప్రభాతవార్త*



సుప్రీం కోర్టులో జరుగుతున్న వాదన పూర్తి స్థాయిలో ఎంఆర్‌పీఎస్‌కు అనుకూలంగా వినిపిస్తున్న న్యాయ వాదులు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధించ బోతున్నారని కదిరా మాదిగా, కలిసిరా మాదిగా జాతి గౌరవాన్ని నిలుపు కోవడానికి ఏకమవుదాం అనే నినాధంలో మాదిగలు ఉధ్యమిస్తున్నారని గుగ్గిళ్ళ సురేష్ అన్నారు. మాదిగల హక్కుల సాధనలో భాగస్వాములం అవుదాం రండి, కదలిరండి అని మంద క్రిష్ణ మాదిగ చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలుద్దాం అని పిలుపు నిచ్చారు. 59ఉప కులాలకు సమానత్వం, సమన్యాయం కోసం గత 30సంవత్సరాలుగా అలుపెరగని సుదీర్ఘ పోరాటం జరుగుతుందని, ఈపోరాటంలో కుళ్ళు కుతంత్రాలు ఎన్ని చేసినా చివరికి ధర్మం, అధర్మం ముందు ధర్మమే విజయం సాధిస్తుందని మంగపేట మండల మాజీ ఇంచార్జి సురేష్ మాదిగ అన్నారు.

# టీఎస్ ఐసెట్ షెడ్యూల్ విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*



తెలంగాణ స్టేట్ ఐసెట్ ఎంబీఏ ఎంసీఏ ఎంట్రన్స్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి ఐసెట్ చైర్మన్ ఆచార్య తాటికొండ రమేష్, ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ ఆచార్య వెంకటరమణ, ఆచార్య ఎస్కె మహమూద్, టీఎస్ ఐసెట్ 2024 కన్వీనర్ ఆచార్య ఎస్.నరసింహచారి శనివారం విడుదల చేశారు. ఐసెట్ నోటిఫికేషన్ మార్చి 5న నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. మార్చి 7న ప్రారంభమై ఏప్రిల్ 30వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రూ.250 అపరాధ రుసుముతో మే 17వరకు, రూ.500 అపరాధ రుసుముతో మే 27వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఐసెట్‌పరీక్షను కంప్యూటర్ బేస్ట్ టెస్ట్ విధానంలో జూన్ 4, 5తేదీలలో నిర్వహిస్తామని ఐసెట్ కన్వీనర్ ఆచార్య నరసింహాచారి తెలిపారు.

# ప్రాపర్టీ టాక్స్ చెల్లించిన బిర్లా ఓపెన్‌మైండ్ స్కూల్ యాజమాన్యం

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

వరంగల్ పరిధి జక్కలొద్దిలోగల బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ యాజమాన్యం వారు బల్దియాకు చెల్లించాల్సిన ఆస్తిపన్ను రూ.9,63,214చెక్‌ను కమిషనర్ రాధికా గుప్తాకు అందచేశారు. పన్ను చెల్లించిన సదరు యాజమాన్యాన్ని అభినందిస్తూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని నగర పరిధిలో వివిధ వ్యాపార, వాణిజ్య గృహ యజమానులు బల్దియాకు చెల్లించాల్సిన ఆస్తి, నీటిపన్నులు బకాయిలు వెంటనే చెల్లించి జీడబ్ల్యుఎంసీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, ఆర్వో శ్రీనివాస్, ఆర్ఐ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపల్లి జెడ్‌పీహెచ్ఎస్‌లో స్వపరిపాలన దినోత్సవం

హోలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 10:



అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డీఈవోగా సూర్యతేజ, కలెక్టర్‌గా విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులుగా నవ్య, ఎమ్మెల్యేగా నానిలు పలువురిని ఆకర్షించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు కుర్మారెడ్డి, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, నసీమాసుల్తానా, సూర్యకాంతం, హేమలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లను బిసి ఏ లో చేర్చాలి


**ముదిరాజ్ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు నీలం సైదులు**

**గుర్రంపోడ్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ముదిరాజ్‌లను బిసి డి నుండి బిసి



ఏ లో చేర్చాలని ముదిరాజ్ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు నీలం సైదులు అన్నారు. శనివారం కొప్పోల్ సెంటర్‌లో పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభించిన ఆయన మీడియాతో మాట్లాడారు. ముదిరాజుల ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకొని సిఎం రేవంత్‌రెడ్డి తమ కులాన్ని బిసి ఏ లో చేర్చాలని ఆయన అన్నారు. ముదిరాజ్‌ల హక్కుల కోసం కొట్లాడిన పండగ సాయన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని ఆయన జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సర్పంచ్ బైరవోని నగేష్, వెంకటయ్య, కొట్ర సత్తయ్య, బిక్షం, నరేందర్, సాయి, తుటిపల్లి యాదయ్య, శ్రీను, హరి, మల్లయ్య, ఎడ్ల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి



గుర్రంపోడ్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: పుట్టిన శిశువుకు ఆరు నెలల తరువాత తల్లిపాలతో పాటు అనుబంధ పౌష్టికాహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల అన్నారు. శనివారం మండలంలోని జిన్నాయిచింత అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వద్దిరెడ్డి మధు సుధన్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ శశికళ తల్లులు పాల్గొన్నారు.

## పెద్దకల్వలలో విఓ మీటింగ్

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పెద్దకల్వలలో విఓ మీటింగ్‌ను శనివారం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మహిళా సాధికారత కేంద్రం నుంచి జెండర్ స్పెషలిస్ట్ సుచిత, స్వప్న హాజరై మాట్లాడారు. బేటీ బచావో, బేటీ పడావో ముఖ్య ఉద్దేశం, లింగ వివక్షత, భ్రూణ హత్యలు, బాల్య వివాహాలు, హెల్ప్‌లైన్ నెంబర్, పోషక ఆహారాలు, పిసి అండ్ పిఎన్‌డిటి, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, పోక్సో చట్టం, సఖీ సేవలు తదితర వాటి ప్రాముఖ్యతను వివరించారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండలంలోని పాతముగ్దుంపురం గ్రామంలో బాధిత కుటుంబానికి ఆటో డ్రైవర్లు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మాదాసి రమేష్ తండ్రి మాదాసి ఎల్లస్వామి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ మేరకు చెన్నారావుపేట ఆటో యూనియన్ అధ్యక్షులు గుర్రం బిక్షపతి ఆధ్వర్యంలో గ్రామానికి చేరుకొని ఆయన మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ వంతు సహాయంగా రూపాయలు పదివేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాకేష్, గౌరవ అధ్యక్షులు బండారి సత్యం, వంగపల్లి రాజు, సంపత్, ముదురుకోల బిక్షపతి, రంజిత్, సదానందం, మల్లయ్య, సాంబయ్య తదితరులు ఉన్నారు.

**యువజ్యోతి యూత్ ఆధ్వర్యంలో....**

కాగా గ్రామానికి చెందిన యువజ్యోతి యూత్ సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. తమవంతు సహాయంగా క్వింటా బియ్యంతో పాటు రూ.1800 వారికి అందించారు. వీరి వెంట యూత్ బాధ్యులు గద్దల ప్రశాంత్, మాదాసి దేవేందర్, ఎండి ఫిరోజ్, రాజు, జన్ను రమేష్, గుర్రం స్వామి, వేల్పుల ప్రశాంత్, సుంకరి సురేష్, కార్తిక్, రాజు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్

ప్రాజెక్టులన్నీ కేఆర్ఎంబికి అప్పజెప్పి రాష్ట్ర హక్కులను కాలరాయొద్దు

నియోజవకర్గ ఇంచార్జీ జివి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల

*బీబీనగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

కెతెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని, ప్రాజెక్టులన్నీ కేఆర్ఎంబికి అప్పజెప్పి రాష్ట్ర హక్కులను కాలరాయవద్దని నియోజకవర్గ ఇంచార్జీ జీవి.రామకృష్ణారావు, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డిలు అన్నారు. శనివారం బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశం లో వారు మాట్లాడుతూ దక్షిణ తెలంగాణ ప్రాంతంలో 68 శాతం మూడు జిల్లాల్లో ప్రభావం ఉంటుందన్నారు. నాగార్జున సాగర్, శ్రీశైలంతో పాటు పలు జలాశయాలు అంతర్భాగమై ఉన్నాయని, అవన్నీ పరిధిలోకి తీసుకు రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి అంగీకరించి, సతకం చేసి రైతుల హక్కులను కాలరాస్తున్నారన్నారు. కెఆర్ఎంకు అప్పజెప్పడమే కాకుండా బిఆర్ఎస్ పార్టీని బద్నాం చేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. ప్రాజెక్టులన్నీ కెఆర్ఎం పరిధిలోకి వెళ్తే ఈ ప్రాంత రైతులకు తీవ్ర నష్టం వాటిల్లు తుందన్నారు. రానున్న రోజుల్లో రైతులకు అన్యాయం జరగకుండా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసే తప్పులను ఎత్తిచూపేందుకే బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఛలో నల్లగొండ సభ నిర్వహించేందుకు ముందుకు వచ్చారన్నారు. అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి వచ్చి తెలంగాణ ప్రజల హక్కులను, జరుగుతున్న అన్యాయాలను కాపాడేందుకు సైనికుల్లా తరలి రావాలన్నారు. తెలంగాణ ప్రజల హక్కులను కాపాడే దమ్ము కేసిఆర్, బిఆర్ఎస్‌కే ఉందన్నారు. సాధించుకున్న హక్కులను హరించే విధంగా కాంగ్రెస్ పార్టీ సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇప్పటి వరకు దక్షిణ తెలంగాణ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. రూపుమాపుతావా, కళ్యాణ లక్ష్మీ, దళిత బంధు పథకాలను రద్దు చేస్తావా అని ప్రశ్నించారు. నల్లగొండలో ఈ నెల 13న చేపట్టిన బహిరంగ సభకు తరలి రావాలని వారు కోరారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఉద్యమ నాయకులు జిట్టా బాలక్రిష్ణారెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, మండల రైతు బంధు సమితి మాజీ కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, మంచాల రవికుమార్, రవి, శ్రీనివాస్, దస్తగిరి తదితరులున్నారు.

## పీఆర్సీ బకాయిలను చెల్లించడం హర్షనీయం

ప్రభాతవార్త- బాలసముద్రం:




2013 పీఆర్సీ బకాయిలకు సంబంధించిన బాండ్స్ డబ్బులను చెల్లించడానికి అంగీకరించి ప్రభుత్వం ద్వారా 285 కోట్ల రూపాయలను విడుదల చేయడం హర్షనీయమని టీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి వెంకన్న అన్నారు. నూతన బస్సుల ప్రారంభం కార్యక్రమంలో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆర్టీసి బస్సులను ప్రారంభించిన సందర్భంలో ఆర్టీసి కార్మికులకు 2013 పీఆర్సీ బకాయిలకి సంబంధించి బాండ్స్ డబ్బులను చెల్లించడానికి అంగీకరించి ప్రభుత్వం ద్వారా 285 కోట్ల రూపాయలను విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో ప్రశ్నించి వ్యక్తిగతంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కని ఒప్పించి ఆర్టీసి కార్మికుల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న సిపిఐ పార్టీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమయమిచ్చి నిధులు కేటాయించిన ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రివర్యులు బట్టి విక్రమార్కకి ఈ సమస్య పరిష్కారంలో ప్రత్యేక చొరవ తీసుకున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని 2017-2021 వేతన సవరణను వెంటనే చేపట్టి ఆర్టీసి కార్మికుల ఆర్థిక ఇబ్బందులను తొలగించే చర్యలు చేపట్టాలని నేడు మధిరలో జరిగిన ఖమ్మం రీజియన్ మహాసభలలో టీఎస్ఆర్టీసి ఎంప్లాయిస్ డిమాండ్ చేశారు. ఈ నూతన ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆర్టీసికి కేవలం మహాలక్ష్మి పథకం అమలు కోసం నెలకు 300 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది చాలా అన్యాయం ఆర్టీసి ఉద్యోగులకు ఈ ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయి డబ్బులు సుమారు 3500 కోట్లు ఎందుకు కేటాయించలేదు. 2017-21 రెండు వతేన సవరణ అమలుకు నిధులు ఎందుకు కేటాయించలేదు. విలీన ప్రక్రియకు నిధులు ఎందుకు లేవు. 9డీఏ ఎరియల్స్ నిదులు లేవు, సీసీఎస్, పీఎఫ్, ఎస్ఆర్‌బీఎస్, ఎస్‌బీటీలకు మోక్షం లేదు. అంటే కార్మికులకు కొసరు వేసి అసలు ఎసరు పెట్టేవిధంగా ఉందని కార్మిక వర్గం భావిస్తోందన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన ఎంపీపీ తహశీల్దార్

అశ్వాపురం,ఫిబ్రవరి10,ప్రభాతవార్త.



గతవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్యసమావేశంలో గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం సకాలంలో అందడంలేదని అంగన్‌వాడీ కేంద్రాలపై ఫిర్యాదులు రావడంతో శనివారం ఎంపీపీ ముత్తినేని సుజాత తహశీల్దార్ బి స్వర్ణ మొండికుంటలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.కేంద్రాలకు హాజరవుతున్న పిల్లలసంఖ్య వారికి అందజేస్తున్న పౌష్టికాహారం మరియు మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు.కేంద్రానికి దగ్గరలోవున్న గర్భిణీలను బాలింతలను పిలిపించి వారికి పాలు గుడ్లు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు.ప్రతి నెల 10వ తారీఖు తర్వాతనే కేంద్రాలకు రేషన్ సరఫరా అవుతున్నట్లు అంగన్‌వాడీ టీచర్లు ఎంపీపీకి తహశీల్దార్‌కు తెలిపారు.కేంద్రాలకు సరఫరా అయ్యే రేషన్ ఇంటివద్ద కాకుండా అంగన్‌వాడీ కేంద్రాలలోనే భద్రపరచాలని సూచించారు.ఈ సందర్భంగా పిల్లలకు ప్లే కిట్స్ రావడంలేదని చార్ట్‌ల ద్వారానే బోధిస్తున్నట్లు అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు.చిన్నారులు గర్భిణీలు బాలింతల పౌష్టికాహారం సకాలంలో అందజేయాలని,వారినుండి ఫిర్యాదులు అందితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ పాఠశాలలో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెడుతున్నారో లేదో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త



ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ కుమారస్వామి అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని 29,30వ వార్డులలో సిపిఐం పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సూర్నపు సోమయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరంలో పాల్గొని రోగులకు పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలు పైబడిన వారందరు ప్రతి ఒక్కరు బిపి, షుగర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆహారం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా గుండెజబ్బులు వస్తున్నాయని రోగాల నివారణకు రోజుకు 45నిమిషాల పాటు వ్యాయాయం చేయా లన్నారు. అనంతరం సూర్నపు సోమయ్య మాట్లాడుతూ డాక్టర్ కుమారస్వామి తన ఎంతో విలువైన సమయాన్ని కాలనీవాసుల కోసం కేటాయించి పేదవారికి వైద్యసేవలు అందించి నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైద్యశిబిరంలో 152మంది వైద్య పరీక్షలు చేసుకోగా 84మందికి బిపి, షుగర్ ఉన్నట్టు పరీక్షల్లో నిర్ధారణ అయిందని వారందరికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం డాక్టర్ కుమారస్వామిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వార్డు నాయకులు చీపిరి యాకయ్య, నూనె శ్రీనివాస్, బేతమల్ల విజయలక్ష్మి, వెన్నమల కిరణ్, మట్టి నరేష్, కుమార్, సమ్మయ్య, జాని, సురేష్, ఆసు పత్రి సిబ్బంది భాస్కర్‌రావు, శ్రీకాంత్, కృష్ణ మెడికల్ రిప్రజెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# తాలుమిర్చితో తల్లడిల్లుతున్న రైతన్న

మొదటి పేజీ తరువాయి :

అంతా తాలుకావడం వల్ల మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే చపాట మిర్చిపంటకు పేరుగాంచింది నర్సంపేట డివిజన్ ఈ మిర్చిని ప్రధానంగా పచ్చళ్లతో పాటు ఇతర ఉత్పత్తులకు అధికంగా ఉపయోగించడం వల్ల భారీ డిమాండ్ పలికింది. అందుకే నర్సంపేట ప్రాంత రైతులు సన్నమిర్చితో పాటు దొడ్డుమిర్చిని కూడా సాగుచేసుకుంటూరు. ఎప్పటిలాగే ఎర్రబంగారం తమ ఇంట సిరులు కురిపిస్తుందన్న ఆశతో ఈ సవత్సరం కూడా నర్సంపేట డివిజన్‌లో దొడ్డ రకం మిర్చిపంటను అధికంగా సాగుచేశారు. గత సంవత్సరం ఈ మిర్చికి వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో క్వింటాల్‌కు రూపాయలు లక్ష దర పలకడం వల్ల ఎంతో సంతోషపడిన రైతులు ఈ సంవత్సరం కూడా మరింత పెట్టుబడులు ఎక్కువ పెట్టి ఎక్కువ మొత్తం ఎకరాలలో సాగు చేశారు. ముఖ్యంగా నర్సంపేట మండలంలో కమ్మపల్లి, దాసరపల్లి, చంద్రయ్యపల్లి, మాదన్నపేట, బాంజిపేటలతో పాటు దుగ్గొండి, నల్లబెల్లి, చెన్నారావుపేట మండలాల్లో కూడా ఈ పంటను అధికంగా సాగు చేశారు. పంట విత్తనం నుండి మొదలుకొని నారుమళ్లతో పాటు మొక్క పెట్టిన నాటి నుండి అష్టకష్టాలు పడుతూ కంటికి రెప్పలా పంటను కాపాడితే ఎంతో కొంత దిగుబడి వస్తుంది. పంట కోసం కల్లాల్లో ఆరబోయగా నూటికి 80 శాతం తాలు కావడంతో రైతన్నలు దిగాలు చెందుతున్నారు. ఓ ఎకరానికి రూపాయలు 50వేల నుంచి లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెడితే పంట చేతికి వచ్చే సరికి తాలుగా మారి ఎందుకు పనికి రాకుండా పోవడం మార్కెట్‌కు తరళిస్తే ఖరీదు దారులు పంటను కొనక పోవడంతో రైతుల కంట కన్నీరు కారుతుంది. ఒక్కో రైతు ఐదు నుంచి 10 ఎకరాల వరకు సాగు చేసి లక్షల్లో పెట్టుబడి పెట్టి నష్టపోయారు. ఇక ఎంతో కొంత చేతికందిన మేలు రకం దొడ్డుమిర్చిని అమ్ముకోవడానికి మార్కెట్‌కు పోతే క్వింటాకు కనీసం 20వేలు కూడా ధర పలకక పోవడంతో రైతులు రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం ప్రారంభంలో అధిక రేటు పలికి తర్వాత రేటు దిగిపోవడంతో మిర్చిపంటనంతా కోల్డ్ స్టోరేజీలలో నిల్వ చేశారు. తక్కువ ధరకు అమ్మలేక చేతిలో పెట్టుబడి లేక ఏం చేయాలో తోచని స్థితిలో రైతులు కొట్టు మిట్టాడు తున్నారు. ప్రతి సంవత్సరం ఈ దొడ్డు రకం మిర్చిని కొనుగోలు చేయడానికి డిల్లీ, హర్యానా, గోండ్యాన, అహ్మదాబాద్, నాగపూర్ నుంచి వ్యాపారస్తులు ఎనుమాముల మార్కె ట్‌కు వచ్చి కొనుగోలు చేపట్టే వారు. మరికొంత మంది రైతులు పంట అధిక రేటుకు అమ్ముకోవాలనే ఉద్దేశంతో ఇక్కడే లారీల్లో లోడ్ చేసుకొని అంతర్జాతీయ మార్కెట్లలోకి పోయేవారు. ఇలాంటి పరిస్థితులు నాడు ఉంటే నేడు కనీసం వ్యాపారులు మార్కెట్‌కు రాకపోవడం స్థానిక ఖరీదు దారులు ధర పెట్టకపోవడం వల్ల రైతులు భారీగా నష్టపోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఎన్నో ఆశలతో ఎర్ర బంగారాన్ని పండించి ఆర్థికంగా బలపడుతామన్న రైతులకు తాలు మిర్చి కళ్ల నిండా నీళ్లు తెప్పిస్తుంది. దొడ్డును నమ్ముకొని సాగు చేసిన రైతులు మాత్రం అధిక పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టానికి గురవుతున్నారని కనీసం పండిన మిర్చికన్నా ప్రభుత్వం అధిక రేటు పెట్టేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత మిర్చి రైతులు కోరుతున్నారు.



# ములుగులో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**ముగిసిన జిల్లా స్థాయి సైన్స్ పోటీలు**

**విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు సైన్స్‌వైజ్ఞానిక పోటీలు**

**ములుగు జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్**

ములుగు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :



విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారిలో సైన్స్ టెక్నాలజీ పెంపొందించు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో తాము కృషి చేస్తున్నామని ములుగు జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం 2024 ను పురస్కరించుకొని తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సంయుక్తంగా నిర్వహించ తలపెట్టిన జిల్లా స్థాయి పోటలు ముగిసినట్లు ఆయన తెలి పారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు చిత్రలేఖనం, కవితా రచన, పాటల పోటీలు, వక్తృత్వ పోటలు నిర్వ హించడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో ఒక్క పాఠ్యాంశ ల్లోనే కాకుండా అన్ని రంగాల్లో నైపు ణ్యాలను పెంపొందించుకోవాలని, ఉపాధ్యా యులు ఆ దిశలో తమ తమ పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కవిత రచన పోటీలలో విజేతలుగా కె. శ్రావణ్ కుమార్, లక్ష్మీనగరం, టి. యశ్వంత రావు సైన్ రైజర్స్ హైస్కూలు ములుగు, జి. నాగజ్యోతి రామన్న గూడెం స్కూలు విద్యార్థులు బహు మతులు గెలుపొందారు. పాటల పోటీలు విజేత లుగా ఆర్. శ్రీజ జడ్పీహెచ్‌ఎస్ వెంకటా పూర్, కె. అశోష్ లక్ష్మీ నగరం, కె. సౌమ్య గోవింద రావుపేట చిత్రలేఖనం విజేతలుగా వైశాలి చల్వాయి, సౌమ్య సాధన హైస్కూలు, ఉమా రాణి కెజీబీవి తాడ్వాయి గెలుపొందారు. ఉప న్యాస పోటీల విజే తలుగా ఆపుల లక్ష్మీ ప్రసన్న సాధన హైస్కూలు, ఎస్. హారిక వెంకటాపుర్ హైస్కూలు, పి. యువరాణి ఆదర్శ పాఠశాల బందారుపల్లి విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిఈబి ములుగు సెక్రటరీ ఎన్నం విజయమ్మ, సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, అర్షం రాజు, సాంబయ్య, ములుగు, ఏటూరునాగారం ఎంఈఓలు సామల శ్రీనివాస్, అనంతుల సురేందర్‌లు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.

## ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు

**పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి**

**ప్రత్యేక అధికారి దామదరస్వామి**

ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పల్లెల అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక పరి పాలనా ధికారి టివి. దామోదర స్వామి ఆధ్వర్యంలో ఆకులవారి ఘన్ పూర్ క్రాస్ రోడ్డు నందు గల నీటి నిల్వలను గుర్తించి పారిశుధ్య కార్మి కులు నీటి నిల్వలపై ఆయిల్‌బాల్స్ వేయడం మరియు మురికి కాలువలను శుభ్రపరిచే కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ఈసంద ర్భంగా దామోదర స్వామి మాట్లాడుతూ గ్రామంలో పరిసరాల పరిశు భ్రతతో పాటు అంటువ్యాధులు ప్రబలకుండా, మంచినీటి వనరులు కలు షితం కాకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని, ప్లాస్టిక్ విని యోగం స్వచ్ఛందంగా నిషేధించాలని ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజ లకు పిలుపునిచ్చారు.

## ఈవీఎం పర్యవేక్షణను పరిశీలించిన నోడల్ అధికారి

మహబూబాబాద్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త

జిల్లాకేంద్రంలోని ఈవీఎం గోడౌన్‌లో నిర్వహిస్తున్న ఫస్ట్‌లెవల్ చెకింగ్‌ను శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌తో కలసి ఈవీఎం నోడల్ అధికారి తిల్లెవల్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పర్యవేక్షణ తీరును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ డేవిడ్, ఎవో వెంకటరమణ, ఎన్నికల విభాగం అధికారి పవన్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది, అఖిలపక్ష పార్టీల ప్రతినిధులు, కాంగ్రెస్ నుండి సురేష్ నాయుడు, బిఆర్‌ఎస్ నుండి మార్నేని కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటాం

**-మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్**

మరిపెడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్త



ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటామని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి ఓబిసి మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ రానున్న పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒ యుద్దసైనికుల్లా పనిచేయాలన్నారు. ప్రతి కార్యకర్తకు తాము అండగా ఉంటామన్నారు. మరోసారి నరేంద్రమోడిని ప్రధాని చేయ డమే తమ ఎజెండా అని అందుకు తగ్గట్టుగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు భూక్య కాంతమ్మ, జక్కుల నాగరాజు, వెంకన్న, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జనగామ రూరల్ సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

రఘునాథపల్లి, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :

ఇటీవల బదిలీలో భాగంగా రఘునాథపల్లికి నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన జనగామ రూరల్ సీఐ ఎలబోయిన శ్రీనివాస యాదవ్‌ను శనివారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయ కులు మందరమేష్, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి, పీఏసీఎస్ డైరెక్టర్ కావటి భాస్కర్ యాదవ్, మినుముల వెంకట్‌రెడ్డి, కర్నె అశోక్ ఉన్నారు.



## వరంగల్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి

# పరిశీలనలో డాక్టర్ బి.నిరంజన్

**మొదటి పేజి తరువాయి :**

పది అసెంబ్లి సీట్లు కోల్పోయిన నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లాలో ముఖ్యంగా అర్బన్ ప్రాంతమైన వరంగల్ లోక్‌సభ పార్లమెంట్ స్థానాన్ని ఏ విధంగానైనా కైవసం చేసుకోవాలన్న ఉద్దేశంతో పార్టీ పట్ల నిబద్ధత కలిగి ఉద్యమ నేపథ్యంతో పాటు యూనివర్శిటిలో పనిచేస్తున్న బలమైన అభ్యర్థి కోసం అధిష్టానం ఆలోచిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఉస్మానియా కాకతీయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కొంతమంది పేర్లతో పాటు డాక్టర్ బైరిని నిరంజన్ పేరు టీఆర్ఎస్ పార్టీలో ప్రస్తావనకు వస్తున్నదని సమాచారం. ఈ నేపథ్యంలో 1996నుంచి 2001 అనేక సామాజిక ఉద్యమాలలో పాల్గొని 2001లో టీఆర్ఎస్ పార్టీ ఏర్పడ్డ తర్వాత తెలంగాణ ఉద్యమంలో అంకితభావంతో పనిచేసిన ఉద్యమ నేపథ్యం ఉన్న మేదావి అయిన టీఆర్ఎస్వి వ్యవస్థాపక ఉపాధ్యక్షులు డాక్టర్ బైరి నిరంజన్‌ను వరంగల్ ఎంపీగా బరిలోకి దింపడానికి బిఆర్ఎస్ అధిష్టానం ముఖ్యంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆలోచిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. అలాగే పార్టీలో పాత క్యాడర్ను నూతన జీవసత్వాలు నింపడానికి మొన్న అసెంబ్లి



ఎలక్షన్‌లో ఉద్యమకారులు, విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు పార్టీకి దూరమైన తరుణంలో ఆ వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తూ విస్తృతమైన సంబంధాలు ఉండి కేయూలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గాను ఆ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ మరోవైపు తన కలంతో దినపత్రికలకు ముఖ్యంగా నమస్తే తెలంగాణకు అనేక వ్యాసాలు రాస్తు సమాజాన్ని చైతన్యం పరుస్తున్న డాక్టర్ నిరంజన్‌ను వరంగల్ పార్లమెంట్‌లో బరిలో నిలపడం వల్ల విజయం అవుతందని పార్టీ భావిస్తున్నట్టు తెలిసింది. అసెంబ్లి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమి పాలైన పరిస్థితుల్లో ఆ పార్టీ తరపున బరిలో దిగేందుకు సహజంగా రాజకీయ ఉద్దండులే జంకుతారు. ఇలాంటి స్థితిలో బిఆర్ఎస్ పార్టీ నుంచి బరిలోకి దిగేందుకు కాకతీయ యూనివర్శిటిలో అధ్యాపక వృత్తి నిర్వహిస్తున్న బైరి నిరంజన్ ముందుకు రావడం రాజకీయ పరిశీలకులను ఆశ్చఎరుస్తున్నది. అసెంబ్లి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమి పాలై రెండు నెలలే అవుతున్నా బైరి నిరంజన్ మనోస్థైర్యానికి ఉద్యమకారులు ముగ్దుల



వుతున్నారు. నైతికత అంటే ఇది కదా అని చెపుకుంటున్నారు.

**నిరంజన్ నేపథ్యం :**

బైరి నిరంజన్ వృత్తి,ప్రవృత్తి తెలంగాణ ఉద్యమమే. ఆయన విద్యార్థిగా ఉన్న రోజుల్లో తెలంగాణ తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా జీవించారు. తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసం అహర్నిశలు పాటుపడ్డారు. టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ కంటే ముందు కేజీ సత్యమూర్తితో కలిసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఆయనకు ఆయన అనేక ఆటుపోటులు ఎదుర్కొన్నారు. పోలీస్ నిర్బంధాలు, వేదింపులు భౌతిక దాడులకు గురయ్యారు. టీఆర్ఎస్ ఆవిర్భవించిన తర్వాత ఆ పార్టీ విద్యార్థి విభాగం వ్యవస్థాపక సభ్యులలో ముఖ్యమైన వాడుగా ఉన్నారు. ఉద్యమ విస్తరణకు,బలోపేతానికి కృషి చేస్తూ టీఆర్ఎస్ విద్యార్థి విభాగాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడంలో విశేష కృషి చేశారు. అలాగే కేయూ వేదికగా తెలంగాణ ఉద్యమాన్ని రగిలించడానికి విద్యార్థులను సంఘటితం చేయడం,చైతన్యం చేయడంలో ప్రముఖంగా పని చేశారు. ఈ నేపథ్యంలో టీఆర్ఎస్ విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేస్తున్నారన్న అక్కసుతో కాకతీయ విశ్వవిద్యాలయంలోని ఏబివిపి మతోన్మాద శక్తులు 2002లో నిరంజన్ మీద దాడి చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో విశ్వవిద్యాలయ విద్యార్థి నాయకుడిపై ఈవిదంగా దాడి జరగడం తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఇదే మొదటిది.

**ఎలక్షన్ ఏదైనా గెలుపు కోసం అహర్నిశలు కృషి**

2002 హైదారాబాద్ గ్రేటర్ మున్సిపల్ ఎలక్షన్‌లో నాయిని నర్సింహారెడ్డి మేయర్ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ఉస్మానియా పరిసర ప్రాంతాల్లో కాలనీ ఉన్న ప్రాంతాలలో దాదాపు 500 మంది కేయూ విద్యార్థులను తరలించి హైదారాబాద్‌లో ఉద్యమం రగింలిచడానికి మున్సిపల్ ఎలక్షన్ వాడుకొని ప్రచారం నిర్వహించారు. అలాగే టీఆర్ఎస్ పోటీ చేసిన ప్రతి ఎలక్షన్‌లో 2001 సిద్దిపేట్ కేసీఆర్ ఉప ఎన్నిక నుంచి మొన్నటి 2023 అసెంబ్లి ఎన్నికల దాకా బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేశారు.

**ఉద్యమం కోసం ఉద్యోగానికి రాజీనామా**

2003లో అప్పటి వెలుగు,ఇప్పటి ఐకేపి ప్రభుత్వ సంస్థలో కమ్యూనిటి కోఆర్డీనేటర్‌గా పని చేస్తున్న కాలంలో ప్రభుత్వ సంస్థలో పనిచేస్తూ విద్యార్థి ఉద్యమంలో పనిచేయడం ఇబ్బంది అని స్వరాష్ట్ర ఆకాంక్ష కోసం తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఉద్యమంలో దూకారు. ఆ క్రమంలో యూనివర్శిటిలలో విద్యార్థులను సమీకరించి ఉద్యమంలో భాగస్వామ్యం చేశారు. అలాగే కేయూ జేఏసీలో కో ఆర్డీనేటర్‌గా ఉండి టీవీ9 ఎన్టీవీ,రాజ్ న్యూస్, హెచ్ఎంటీవీ లాంటి ప్రముఖ ఎలక్ట్రానిక్ మీడియాలో జరిగే చర్చా వేదికల్లో తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను తన మేధో విశ్లేషణా శక్తితో తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించారు. అంతే కాకుండా తన కలంతో అనేక పత్రి కలలో వ్యాసాలు రాశారు. కాకతీయ విశ్వ విద్యా లయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సమస్యల పరిష్కారం కోసం పని చేశారు. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్ళడం కోసం నమస్తే తెలంగాణ ఇంకా ఇతర పత్రికలకు ఎడిటోరియల్ పేజీల్లో వ్యాసాలు రాశారు. ఈ మధ్య కాలంలో సినిమాల్లో సహ కథా రచయితగా కూడా తన సృజనాత్మక శక్తిని సమా జానికి పంచు తున్నారు.



ప్రస్తుతం తెలంగాణలో ఉన్న పరిస్థితుల్లో ఇలాంటి బహుముఖ ప్రజ్ఞాశాలి,యూనివర్శిటి ఉద్యమ కారుడుకి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వడం వల్ల గెలుపు సులువుగా అవుతుందని తెలంగాణ వాదులు మేదావులు అంటున్నారు. హనుమకొండ పార్లమెంట్ నియోజకవర్గంలో విద్యార్థి మేదావులు, జర్నలిస్టు, డ్వాక్రా మహిళలు వారు గెలుపు కోసం పని చేస్తారని పాత తరం టీఆర్ఎస్ కార్యకర్తలు, తెలంగాణ వాదులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున ఎంపీ టికెట్ ఆశిస్తున్న బిఆర్ఎస్వీ రాష్ట్ర వ్యవస్థాపక ఉపాధ్యక్షుడు విద్యార్థి విభాగం వరంగల్ ఇంచార్జి యూనివర్సిటి విద్యార్థి ఉద్యమ అధ్యాపక నాయకుడు యువ మేదావి డాక్టర్ బైరి నిరంజన్‌కు వరంగల్ స్థానం నుంచి ఎంపీ టికెట్ ఇస్తే గెలుపు సులువు అవుతుందని పలువురు అనుకుంటున్నారు. టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు మాజీ స్థానిక శాసన సభ్యులు చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌ను బైరి నిరంజన్‌ను కలిసినట్టు తెలుస్తున్నది. ఏది ఏమైనా ప్రస్తుత పరిస్థితుల్లో బైరి నిరంజన్ లాంటి యువమేదావి ఎన్నికల రంగంలోకి దిగడం వరంగల్ ఓటర్లలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఎన్నికలు అంటే మందబలం, ధనబలంగా మారిపోయిన పరిస్థితుల్లో నైతికతే పెట్టుబడిగా ఉద్యమ నేపద్యమే తరగని శక్తిగా బరిలోకి దిగుతున్న బైరి నిరంజన్ రాజకీయ ఆరంగేట్రం యువ ఓటర్లను తెలంగాణ వాదులను ఉత్తేజితులను చేస్తున్నది.

## గావ్ ఛలో అభియాన్ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు

ప్రభాతవార్త-కరీమాబాద్:

గావ్ ఛలో అభియాన్(పల్లెకు పోదాం పదండి) కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం డివిజన్37, బుడగ జంగాల కాలనీ బూత్ 214లో వివిధ వర్గాల ప్రజలతో,పార్టీ బూత్ సభ్యులతో బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ ఆర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్రం అమలుపరుస్తున్న పథకాలను,జాతీయస్థాయి విజయాలను,రాష్ట్రస్థాయి విజయాలను ప్రజలకు తెలుపుతూ మోదీ గ్యారెంటీల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, 37వ విడిజన్ అధ్యక్షులు గోల కుమార్, మిరియాల అరుణ్, రమేష్, నిరంజన్, నాగ రాజు, శంకర్, నర సింహ, సంపత్, రామ కృష్ణ, మల్లయ్య, ముఖేష్, కుమార్, రాకేష్, కేశవ్, నాగార్జున, పాషా తది తరులు పాల్గొన్నారు.






## పరకాల నూతన సీఐని కలిసిన నాయకులు

నడికూడ,ప్రభాతవార్త:



పరకాల పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాద్యతలు చేపట్టిన సీఐ ఎమ్. అబ్బయ్యను కాంగ్రేస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. సన్మానించిన వారిలో హన్మ కొండ జిల్లా ఓ.బి.సి కోఆర్డినేటర్ బొమ్మ చంద్రమౌళి, సీనియర్ నాయకులు నారగాని కుమార స్వామి, వి.సురెందర్‌రెడ్డి ఉన్నారు

## సమ్మక్క-సారలమ్మ జాతర పనులను పరిశీలన

**వరంగల్ పార్టమెంట్ అస్పరెంట్ ఎంపి మోసెస్ ఆనంద్ కుమార్**

నడికూడ,ప్రభాతవార్త:



హన్మకొండ జిల్లా నడికూడ మండలంలో అతిపెద్ద మూడో జాతరగా పిలుచుకునే కంటాత్మకూర్ సమ్మక్క-సారలమ్మ జాతర పనులను సెయింట్ పాల్స్ స్కూల్స్ అధినేత,కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ కోఆర్డినేటర్, వరంగల్ పార్టమెంట్ అస్పరెంట్ ఎంపి మోసెస్ ఆనంద్ కుమార్ పరిశీలించారు. జాతర పరిసరాలను కలియ తిరిగారు. జాతర పనులకు సంబందించి అక్కడ ఉన్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు అన్ని విదాలుగా సౌకర్యాలు ఉండే విదంగా పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి చొరవతో జాతర కమిటి దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. అక్కడక్కడ కొన్ని సమస్యలు పేర్కొని ఉండడం మా దృష్టికి వచ్చిందని వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటి చైర్మన్ రాజిరెడ్డి,వైస్ చైర్మన్ వెంకటస్వామి,ఎమ్మార్పీఎస్ వ్యవస్తాపక అద్యక్షులు బిక్షపతి,రామక్రిష్టాపూర్ మాజీ సర్పంచ్ లింగమూర్తి,కాంగ్రేస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఎల్కతుర్తిలో నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్

**-హాజరైన ఎస్సై**

ఎల్కతుర్తి ప్రభాతవార్త:

మండల పరిధిలోని సూరారాం గ్రామ శివారులో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారం సిఐ ఏ.ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ గోదారి రాజ్‌కుమార్ హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు హింగే శ్రీకాంత్, అంబాల శ్రీకాంత్, ఆర్గనైసిర్ చెయ్యగా నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్ణమెంట్‌ను ప్రారంభించగా, విరు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీ ఇంద్రసేనారెడ్డి, ఏఐసీసీ మెంబర్ అశోక్ రెడ్డి, గోలి రాజేశ్వరరావు, సంతాజి డాక్టర్ రమేష్, నరేష్, గొర్రె మహేందర్, పాక రమేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# జనగామ వార్త



## న్యాయం కోరుతూ భూ బాధితుల నిరసన

*తరిగొప్పుల, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :*



అక్రమ పట్టా పొందిన వ్యక్తిపై చరయలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామానికిచెందిన పలువురు రైతులు శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తమ పూర్వీకులు 1985లో అబ్దుల్‌నాగారం శివారులో సర్వే నంబర్ 146లో 5.11గుంటల భూమిని గ్రామానికిచెందిన బోగ గౌరమ్మ వద్ద కొనుగోలు చేయడం జరిగిందని అట్టి భూమిని అద గ్రామానికిచెందిన భాషబోయిన రమేష్ తప్పుడు పత్రాలతో భూమి హక్కులు పొందాడని ఆరోపించారు. ఈ విషయమై ప్రజావాణిలో వినతిపత్రం అందచేశామని, రెవెన్యూ జిల్లా అధికారులు చొరవ తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. నిరసన తెలిపిన వారిలో కావటి సిద్దిమల్లు, వెంకటసిద్దులు, రాజు, బొల్లెవేని సిద్దయ్య, కావటి కనకయ్య పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించాలి

*జనగామ టౌన్, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :*




అక్రమ అరెస్టులను ఖండించాలని బీజేపీ ఎస్టీ మోర్చ నాయకులు తెలిపారు. శనివారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉండగా ముందస్తుగా బీజేపీ ఎస్టీ మోర్చ నాయకులను పోలీసులు అరెస్టుచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవ్యం సద్గురు సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతిని ఈనెల 15న ప్రభుత్వ సెలవుదినంగా వెంటనే ప్రకటించాలని, భాగ్యనగరం నడిబొడ్డున 108అడుగుల సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రభుతం ప్రతిష్ఠించాలని గత పదిరోజుల నుంచి సీఎంను కలిసి వినతిపత్రం అందచేసేందుకు ఎన్ని ప్రయత్నాలుచేసిన సీఎం కార్యాలయ సిబ్బంది అనుమతి ఇవ్వకపోవడంతో అసెంబ్లీ జరుగుతున్న సందర్భంగా రాష్ట్రపార్టీ పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉండగా ముందస్తుగా బీజేపీ ఎస్టీ మోర్చ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు బానోతు రామకోటి నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య, పట్టణ అధ్యక్షులు తిరుపతి, మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్‌లను అరెస్టుచేశారు.

## ఎంఎల్‌పీఐ రెడ్‌ఫ్లాగ్ 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

*పాలకుర్తి,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*



నేడు మార్క్సిస్ట్ లెనినిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రెడ్‌ఫ్లాగ్ తెలంగాణ 3వ రాష్ట్ర మహాసభలు హైదరా బాద్‌లోని సుందరయ్య భవన్‌లో జరుగుతున్నాయని, జిల్లాలోని పార్టీ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని రెడ్‌ఫ్లాగ్ జనగామ జిల్లాకార్యదర్శి మాన్యపు భుజేందర్ తెలిపారు. ఈ మహాస భలకు జాతీయ కార్యదర్శి ఎమ్మెస్ జయకుమార్, కేంద్ర కమిటీ సభ్యులు మరీదు ప్రసాద్‌బాబు, ఏపీ రాష్ట్ర కార్యదర్శి, బసవ లింగప్ప కర్ణాటక రాష్ట్ర కార్యదర్శి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని రాష్ట్ర మహాసభల పార్టీ నిర్మాణం, నూతన కమిటీ ఎన్నిక జరగనున్నదని తెలిపారు.

## పటేల్‌గూడెం చెరువు కాలువల పునరుద్ధరణ

*లింగాలఘణపురం, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :*



పటేల్‌గూడెం గ్రామంలో అనేక సంవత్సరాలుగా చెరువు కాలువలను రైతుల పంట పొలాలుగా ఉపయోగించుకున్నారు. తద్వారా గ్రామంలో ఉన్న మురుగునీరు, చెరువునీరు పోకపోవడం వల్ల గ్రామస్తులు చాలా సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఈసందర్భంగా గ్రామపెద్దలు స్థానిక ఎమ్మార్వో వినయలత దృష్టికి తీసుకరాగా శనివారం వారి చొరవతో అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను దగ్గరుండి పరిష్కరించినందుకు గ్రామస్తులు, స్థానిక ఎంపీటీసీ ఎమ్మార్వోకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, మాజీ సర్పంచ్ పెండ్లి దేవేంద్రమోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శేఖర్‌రెడ్డి, సోమిరెడ్డి, మాజీ ఎంపీపీ బోయిని శిరీషరాజు, రామకృష్ణ, పంచాయతీ సెక్రటరీ సాయికుమార్, యాదవరెడ్డి, రాజు, బుచ్చయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఐమాక్స్ లైట్లు ప్రారంభం

*పాలకుర్తి, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో జడ్పీ నిధుల నుంచి జడ్పీ కోఆప్షన్ సభ్యులు మదార్‌కు కేటాయించిన మూడులక్షల రూపాయల వ్యయంతో మండలకేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కస్తూర్బా గురుకుల పాఠశాలల్లో ఐమాక్స్ లైట్లను జడ్పీ ఫ్లోర్‌లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, ఎంపీపీ నాగిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. పరీక్షల సమయంలో లైట్లు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని, విద్యార్థులకు చదువుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయడం కూడా చాలా సంతోషంగా ఉందని పాఠశాల హెచ్‌ఎం అనుముల లక్ష్మీ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల, మాజీసర్పంచ్ వీరమనేని యాకాంతరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, మండలపార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, గ్రామపార్టీ అధ్యక్షులు కమ్మగాని నాగన్న, కర్ణాకర్‌రెడ్డి, సాంఘిక సంక్షేమ, కస్తూర్బా, గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం లక్ష్మీనారాయణ, రమాదేవి, సొన్నాయి లకృష్ణవేణి, బాల, కృష్ణవేణి, సృజన, సునీత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీల సర్వేను పరిశీలించిన కాంగ్రెస్ శ్రేణులు

*తరిగొప్పుల, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని అక్కరాజుపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఆరుగ్యారంటీలలోని 500 గ్యాస్‌సిలిండర్ కోసం అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను, గ్రామపరిశుభ్రతలో భాగంగా వాటర్ ట్యాంకుల క్లీనింగ్‌పనులను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జొన్నగోని నర్సింహులుగౌడ్ ఆధ్వర్యంలో శనివారం పర్యటించారు. ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడినడ, కాంగ్రెస్‌పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు సురేష్, కోశాధికారి గొలుసుల రాజు, యూత్ అధ్యక్షుడు చిరంజీవి, కాంగ్రెస్ నాయకులు పలుచని రమేష్‌గౌడ్, గోరంతల వీరన్న, గాలి ఐలయ్య, రమేష్‌కుమార్, గాలయ్య, వెంకటస్వామి, శేఖర్ పాల్గొన్నారు.

## అయోధ్య బాలరాముడిని దర్శించుకున్న రామభక్తులు

*పాలకుర్తి, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో అయోధ్య బాలరాముడి దర్శనం ఈ జన్మలో చేసుకున్న పుణ్యం అని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ అన్నారు. రాముడి దర్శనం అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ వల్ల అయోధ్య శ్రీరాముని ట్రస్టు ఆధ్వర్యంలో కల నెరవేరిందన్నారు. పాలకురినత నియోజకవర్గం నుంచి దాదాపు 300మంది అయోధ్య శ్రీరాముని దర్శనానికి తరలివెళ్లడం జరిగిందని అక్కడి ఉత్తర్‌ప్రదేశ్ బీజేపీ యోగి ప్రభుత్వం భక్తులకోసం ముమ్మర ఏర్పాట్లు చేశారని, పేదవారు ఉన్నవారు అని కుల బేధాలు లేకుండా దర్శనం కల్పించారన్నారు. ఈసందర్భంగా అక్కడి ప్రభుత్వం, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. తరలివెళ్లిన వారిలో బీజేపీ మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మారం రవికుమార్, అయిర్నేని రామారావ్, కర్నాకర్, దొడ్డరాజమౌళి, పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీల ఎన్నిక

*బచ్చన్నపేట, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలంలోని నక్కవాని గూడెం, ఇటుకాలపల్లి, నారాయణపురం గ్రామాలలో గ్రామ కమిటీలు వేశారు. నక్కవాని గూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బోడపట్ల ఐలయ్య, ఉపాధ్యక్షులుగా గోదాల బాబు, బొట్టుసత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ శ్రీనివాస్, కార్యదర్శులుగా గుండెని శ్రీనివాస్, గోదల పరుశరాములు, కోశాధికారిగా కామెడి నర్సిరెడ్డి, సోషల్ మీడియా తుపాకుల దుర్గేష్, కార్యవర్గ సభ్యులుగా తుర్కపల్లి నర్సింగరావు, గోదల సంపత్, బైరగోని రాజు, పంబాల సిద్దులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా బొట్టు అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులుగా బైరగోని వెంకటేష్, అరాకుల రక్షన్, ప్రధాన కార్యదర్శిగా బొట్టు కరుణాకర్, కార్యదర్శులుగా పయ్యావుల సాయికుమార్, పంబాల ప్రవీణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**– ఇటుకాలపల్లి నూతన కమిటీ..:**

ఇటుకాలపల్లి గ్రామశాఖ అధ్యక్షునిగా మ్యాక కిష్టయ్య, ఉపాధ్యక్షులుగా దూదిపాల రాజురెడ్డి, ఎండి.మౌలానా, ప్రధాన కార్యదర్శిగా జేరిపోతుల రాజు, కార్యదర్శిగా కుడికాల మల్లేశం, పిట్టల రమేష్, కోశాధికారిగా బోడ శ్రీనివాస్, యూత్ కమిటీ అధ్యక్షులుగా జేరిపోతుల బాబు, ప్రధాన కార్యదర్శిగా నాగమల్ల స్వామి, మహిళా కమిటీ అధ్యక్షురాలుగా దూడల పద్మ, ఉపాధ్యక్షులుగా నేరెళ్లసత్తవ్వ, ప్రధాన కర్యాదర్శిగా తలారి లచ్చవ్వ ఎన్నికయ్యారు.

**– నారాయణపురం నూతన కమిటీ..:**

నారాయణపురం గ్రామశాఖ అధ్యక్షునిగా పరిదె శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బండ్ల ఉపచారి, జంగిటి సుధాకర్, కండ్రాజు పరశురాములు, మాసాపేట అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొండం పరశురాములు, కార్యదర్శులుగా పరిదె శ్రీకాంత్, ఇండ్ల రాములు, కోశాధికారిగా పుచుల కనకయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు అల్వాల ఎల్లయ్య, నిడిగొండ శ్రీనివాస్, నూకల బాల్‌రెడ్డి, నల్లగోని బాలకిషన్, ఆరగొండ పరుశరాములు, బొమ్మర్ల వేణు వందన, ఈదులకంటి వెంకట్‌రెడ్డి, రామిని మదన్‌మోహన్, బందారం క్రాంతికుమార్, బండకింది హరిబాబు, జిల్లెల్ల దయాకర్‌రెడ్డి, గాలి కృష్ణ, జంగిటి నరేష్, చెరుకూరి శ్రీనవాస్, సద్దులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందచేత

*బచ్చన్నపేట, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కట్కూరు గ్రామవాసి తమ్మిడి శ్రీకాంత్ బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ అయి అనారోగ్యానికి గురైనందున ఆయన చికిత్స నిమిత్తం యూనియన్ తరుపున రూ.16వేలు నగదును అందచేశారు. ఈకార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు సూత్రమే రమేష్, నీల కుమారస్వామి, మచ్చ సతీష్‌కుమార్, రాపల్లి శాంతయ్య, రాపల్లి సదానందం, రాపెల్లి శివ, కుందారపు దశరథ, గంగరబోయిన నరేష్, నరసింహులు, పవన్, దూడం మహేశ్, గొల్లపల్లి సిద్దేశ్వర్, రాపల్లి ప్రసాద్, తాడిచెట్టు భాస్కర్, తమ్మిడి రజనీకాంత్, ఎలికట్టె రాజు, గంగరబోయిన నరేష్, గంగర బోయిన పవన్, కర్రె నరేష్, బేతి సంతోష్, నర్సింహులు, స్వామి, గణేష్, ప్రసాద్, పవన్, రాము, ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, ఎర్రోజు కృష్ణమోహన్, దాసు తదితరులు పాల్గొన్నారు.



# రెజ్లింగ్ జాతీయ స్థాయి పోటీలకు ఆదర్శ వాణి విద్యార్థులు



దుగ్గొండి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

మండల కేంద్రం ఆదర్శవాణి పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ నగనబోయిన రవి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ నెల 7, 8వ తేదిల్లో హన్మకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో గెలుపొంది జాతీయ స్థాయికి ఎంపికయ్యారన్నారు. అనంతరం క్రీడాకారులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. వివిధ కేటగిరిలలో గెలుపొందిన క్రీడాకారులు భరత్ గోల్డ్‌మెడల్, సిద్ధు సిల్వర్‌మెడల్, సుసన్న బ్రౌన్, రితిక్ బ్రౌన్ మెడల్‌లను సాధించారు. ఈ నెల 28, 29వ తేదిల్లో మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో జరిగు జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. ఆటలు భవిష్యత్‌లో మంచి మార్గాలను చూపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బత్తిని బుచ్చన్న, ప్రిన్సిపల్ శశిధరచారి, సుధాకర్, రవి, రమేష్, పీఈటీ దేవేందర్, కార్తిక్, పాపా, శశిధర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.





## ప్లాస్టిక్ రహిత మేడారం కరపత్రాలను ఆవిష్కరించిన కన్స్యూమర్ ఆర్గనైజషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

నర్సంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో అంబేద్కర్ సెంటర్‌లో తెలంగాణ స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య మరియు రాష్ట్ర, ఉమ్మడి వరంగల్ జిల్లాల కన్స్యూమర్ ఆర్గనైజషన్‌ల ఆధ్వర్యంలో మేడారంకు దారి చూపే ఫ్లెక్సీ బ్యానర్ మరియు ప్లాస్టిక్ రహిత మేడారంకు సంబంధించిన కరపత్రాలు ప్రారంభోత్సవం కన్స్యూమర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఠాకూర్ రతన్ సింగ్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్, స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు, కన్స్యూమర్ ఆర్గనైజషన్ రాష్ట్ర కార్యదర్శి గిరగాని సుదర్శన్ గౌడ్‌ల చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ కమిటీ మెంబర్ బండ కాళిదాస్, మున్సిపల్ కమీషనర్ వెంకటస్వామి, స్వయంకృషి సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, ఛాయా సంస్థ ప్రతినిధి కోట దేవిడ్, వినియోగదారుల ఫోరమ్ నుండి నాగెల్లి సారంగం గౌడ్, కన్స్యూమర్ ఫోరమ్ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షులు మెన వసంత, యూత్ ప్రెసిడెంట్ ఎరబోయిన కిషన్ మరియు యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వానర గుంపు బీభత్సం

### -ఎకరం మొక్కజొన్న పంట ధ్వంసం

నల్లబెల్లి, ఫిబ్రవరి, ప్రభాతవార్త

వానర గుంపు బీభత్సవంతో ఎకరం మొక్కజొన్న పంట ధ్వంసమైన సంఘటన నల్లబెల్లి మండల కేంద్రం శివారులో శనివారం చోటుచేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి రమణాచారి తన ఎకరం వ్యవసాయం భూమిలో మొక్కజొన్న పంట సాగు చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో పంట పీచు దశకు వచ్చి ఇప్పుడే గింజలు వేస్తున్న తరుణంలో వందలాది కోతుల గుంపు ఈ పంటచేయులపై దాడి చేయడంతో పీచు దశకు వచ్చిన మొక్కజొన్న కండెలు పూర్తిగా నెలరాయి పోయాయి. దీంతో బాధిత రైతు భార్య ఇంకో 15 రోజుల్లో చేతికి అందే మొక్కజొన్న పంట వానర గుంపు చేత ధ్వంసం అయిందని కన్నీటి పర్యంతం అయింది. ఈ సంఘటనపై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం ద్వారా పరిహారం వచ్చేలా చూడడంతో పాటు కోతుల గుంపుల బాధనుండి తమతో పాటు తమ పంటలను కాపాడి కోతుల మందను గ్రామాల నుండి అడవికి తరలించే కార్యక్రమం చేపట్టాలని వారు కోరారు. ఇలా చాలా ప్రాంతాలలో ఇలాంటి సంఘటనలు జరిగినప్పటికీ రైతులు పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోతుందని పలువురు పేర్కొన్నారు.



## ఎన్నికల హామీలను త్వరగా నెరవేర్చాలి

నర్సంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేసి ప్రజల ఆశలను నెరవేర్చాలని అందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలని అంతేతప్ప గత ప్రభుత్వం వలె అంకెల గారడీలు చేయవద్దని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శనివారం రాష్ట్ర అసెంబ్లీలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన రెండు లక్షల 75వేల 891 కోట్ల రూపాయల ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రతిపాదనపై ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేసే విధంగా బడ్జెట్ కేటాయించినందుకు సంతోషమే అయినప్పటికీ ఆచరణ త్వరగా పూర్తి చేయాలని కోరారు. అలాగే కుంటి సాకులతో లబ్ధిదారులను అనర్హులుగా చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇచ్చినట్లుగా అమలు చేయాలన్నారు. రాష్ట్రానికి తలమానికమైన వ్యవసాయ రంగానికి 19వేల కోట్ల రూపాయలే కాకుండా కనీసం 20శాతం నిధులను కేటాయించాల్సిందన్నారు. అలాగే అభివృద్ధిలో వెనుకబడిన దళిత గిరిజన బీసీ మైనారిటీలను ముందుకు నడిపించేందుకు ఎలాంటి చర్యలు ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే నిరుద్యోగులకు భృతి కల్పించేందుకు మౌళిక సదుపాయాల కల్పన కోసం రైతుల పంటల ధర నియంత్రణ కోసం బడ్జెట్ కేటాయించకపోవడం సరైనది కాదన్నారు. ఏది ఏమైనా బడ్జెట్ ఆచరణలో అమలు అయ్యే విధంగా పేదలకు న్యాయం జరిగే విధంగా ఆశలు నెరవేరే విధంగా ప్రకటించిన హామీలను తక్షణమే అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మత్స్యకారులు చేయి, చేయి కలిపి నిరంతరం శ్రమించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి నరేష్‌కుమార్ వరంగల్ జిల్లా ఉమ్మడి మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షుడు బూస మల్లేశం, ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని రేకంపల్లి గ్రామంలో శనివారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యపారిశ్రామిక సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ సంఘంలో సభ్యత్వం పొందారన్నారు. ప్రభుత్వం వచ్చే సబ్సిడీలను పొందాలన్నారు. సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. మత్స్యజాతి ఎంతగానో వెనుకబడి ఉందన్నారు. రిజర్వేషన్ పరంగా విద్యలో ఉద్యోగాల్లో నష్టం జరుగుతుందన్నారు. హక్కుల సాధన కోసం ముదిరాజ్‌లంతా ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిళి, సోమయ్య, పొన్నం సాంబయ్య, తూటి రవి, సాంబయ్య, సుధాకర్, నర్సింహస్వామి, కుమారస్వామి, శానబోయిన నర్సింహస్వామి, రాజేందర్, రాంబాబు, పొన్నం వంశీ పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు

### -ఎంపిడివో విజయ్‌కుమార్

నల్లబెల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ప్రతి విద్యార్థికి తల్లిదండ్రులతో పాటు సమాజంలో సుస్థిర స్థానం కల్పించేందుకు ఉపాధ్యాయుడే మార్గదర్శకుడని నల్లబెల్లి ఎంపిడివో విజయ్‌కుమార్ పేర్కొన్నారు మండలంలోని నారక్కపేట జిల్లా సెకండరీ పాఠశాలలో 2002 నుండి 2023 వరకు సుమారు 21 సంవత్సరం పదో తరగతి వరకు విద్యనభ్యాసించిన విద్యార్థులు సుమారు 600 మంది పర్వ, 2024 ద్వారా పూర్వ విద్యార్థుల సమ్మెళన కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిడివో ఎన్‌విజయ్‌కుమార్ డీఎస్‌వో కే.శ్రీనివాస్, మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి చెందిన వక్కల చంద్రమౌళి సరస్వతి విగ్రహాన్ని పాఠశాలకు బహూకరించడంతో పాఠశాల ప్రాంగణంలో ఎంపిడివో చేతుల మీదుగా ఆ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించిన ఉన్న ఊరిని కన్న తల్లిదండ్రులను విద్యనేర్పిన గురువులను దేవాలయం లాంటి విద్యాలయాన్ని మరిచిపోకూడదని ఆయన సూచించారు. అనంతరం 21 సంవత్సరానికి సంబంధించిన విద్యార్థులు తమ చిన్ననాటి విషయాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం విద్య నేర్పిన గురువులతో పాటు పాఠశాల అభివృద్ధికి పాల్పడిన వ్యక్తులను శాలువా కప్పి అభినందించారు. జిల్లా పరిషత్ సెంకడరి పాఠశాల నారక్కపేట గ్రామానికి రావడానికి కృషి చేసిన మాజీ సర్పంచ్ స్వర్గీయ చెన్నమల్ల నర్సయ్యతో పాటు మిగతా గ్రామస్తులను వారు గుర్తు చేసుకున్నారు. అనంతరం ప్రముఖ గాయకుడు నారక్కపేట పాఠశాల విద్యార్థి రామకృష్ణ పాడిన పాటలు, విద్యార్థులు చేసిన నృత్యాలు, నాటికలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌వో శ్రీనివాసరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ రాయసాబ్, పూర్వవిద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్లో జిల్లా ద్వితీయ బహుమతి పొందిన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

కేవలం 350 రూపాయల ఖర్చుతో గైడ్ టీచర్ బాలాజీ రావు సహకారంతో వినూత్నమైన బహుల ఉపయోగాల టేబుల్ తయారు చేసి అనుమాండ్ల భార్గవి వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి అనుమాండ్ల భార్గవి గైడ్‌టీచర్ పిన్నింటి బాలాజీరావు సహకారంతో తయారు చేసిన ఇన్నోవేటివ్ మల్టీ పర్పస్ అడ్జస్టబుల్ టేబుల్ వరంగల్ జిల్లా స్థాయి సైన్స్ ఫేయిర్‌లో ద్వితీయ బహుమతి పొందినట్లు డీఈవో కే.వాసంతి, జిల్లా సైన్స్ అధికారి డా.కట్ల శ్రీనివాస్, ప్రకటించారని పాఠశాల హెచ్ఎం జయ తెలిపారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్ బాలాజీరావు, విద్యార్థి అనుమాండ్ల భార్గవికి అభినందనలు తెలిపారు. వీరిద్దరికి రీజనల్ సైన్స్ సెంటర్ హనుమకొండలో లోడి ఈవో కే.వాసంతి జిల్లా సైన్స్ అధికారి డా.కట్ల శ్రీనివాస్, వరంగల్ రీజనల్ సైన్స్ సెంటర్ అధికారుల చేతుల మీదుగా 12న ప్రశంస పత్రం అందించనున్నట్లు తెలిపారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# బస్టాండ్, కాలేజ్ గ్రౌండ్ ఆవరణలో అక్రమ డబ్బాలను తొలగించాలి

**-సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్**

*భూపాలపల్లి, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)*

భూపాలపల్లి పట్టణంలోని బస్టాండ్, ప్రభుత్వ డిగ్రీ కళశాల గ్రౌండ్ ఆవరణలో అక్రమంగా నిర్మిస్తున్న డబ్బాలు(దుకాణాలు) తొలగించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ అధికారులను డిమాండ్ చేశారు. స్థానిక రావి నారాయణ రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ మాట్లాడారు. రాజకీయ నాయకులు, ఆర్థికంగా ఉన్నవాళ్లు కూడా అక్రమంగా డబ్బాలు వేసుకున్నారని అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే వాటిని తొలగించాలని కోరారు. కొన్ని సంవత్సరాలుగా చిరు వ్యాపారం చేసుకుంటూ రోడ్డు వెడల్పులో భాగంగా దుకాణాలు కోల్పోయిన వారు ఉన్నారని, వారికీ ఎవరికీ న్యాయం చేయలేదన్నారు. అక్రమంగా డబ్బాలు వేసి కిరాయికి ఇచ్చుకుంటూ సోమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. లేనియెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని ప్రవీణ్ హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ నాయకులు నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, అరబోయిన వెంకటేష్, కాంతారావు, రాసపల్లి భద్రయ్య, మహేష్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.




## నారాయణ పాఠశాలలో ఘనంగా 'వైట్ కలర్ డే' వేడుకలు

*గణపురం, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)*



మండలకేంద్రంలోని నారాయణ హైస్కూల్‌లో ప్రపంచ శాంతిని పెంపొందించడానికి మానవులందరి సమన్వయాన్ని పెంపొందించడానికి 'వైట్ కలర్ డే' వేడుకను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలుపు రంగు దుస్తులు ధరించారు. డ్రాయింగ్, పాటు పాడటం, ప్రపంచ శాంతి, సమగ్రతను వర్ణించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ ఎ.భానుచందర్, ప్రిన్సిపాల్ ఎ.స్రవంతి, డైరెక్టర్ ఎస్.రవి, ఉపాధ్యాయులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

## నూతన సిఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

*నెక్కొండ, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)*



నెక్కొండ సిఐగా బదిలీపై వచ్చిన చంద్రమోహన్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మాజీ ఎంపీపీ ఆవుల చంద్రయ్య,మండల కాంగ్రెస్ నాయకులు ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు మాదటి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు చల్ల పాపిరెడ్డి, మెరుగు విజయ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కెనాల్‌లో లభ్యమైన మృతదేహం

*నెక్కొండ, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)*

మండలంలోని పిఏస్ పరిధిలోని బొల్లికొండ శివారులోని ఎస్సారెస్పి కెనాల్‌లో సుమారుగా 10 రోజుల క్రితం చనిపోయిన గుర్తు తెలియని మహిళా యొక్క శవం లభ్యమైనట్లు మృతురాలు 25 సంవత్సరాల వయస్సు ఉంటుందని మృతురాలి చెయిపై ఎమ్ అనే అక్షరంలో టాటు మార్కు ఉన్నట్లు ఇట్టి మృతదేహం గురించి సమాచారం తెలిసిన వారు నెక్కొండ ఎస్ఐ 8712685236, పిఏస్ 8712685026 నెంబర్లను సంప్రదించాలని ఎస్ఐ జానిపాషా పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి సొసైటి చైర్మన్ సస్పెండ్

*నర్సంపేట, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)*

బిఆర్ఎస్ పార్టీ నుండి నర్సంపేట సొసైటి చైర్మన్ మురాల మోహన్‌రెడ్డి సస్పెండ్ చేస్తున్నట్లు మండల ఆర్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ తెలిపారు. గత కొన్ని రోజుల నుంచి మోహన్‌రెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం వల్ల మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కమిటీ నిర్ణయం తీసుకొని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. నేటి నుంచి మోహన్‌రెడ్డికి బిఆర్ఎస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

## గణపురం సోసైటీ ఛైర్మన్‌గా కుమార్ యాదవ్

**-ఏకగ్రీవంగా జరిగిన ఎన్నిక**

**-నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా సహకార అధికారి శైలజ**

*గణపురం, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)*



గణపురం సోసైటీ అధ్యక్షులుగా కన్నబోయిన కుమార్ యాదవ్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా సహకార అధికారి శైలజ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా సోసైటీ డైరెక్టర్‌లు మెజారిటీగా కుమార్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతవారం బిఆర్ఎస్‌కు చెందిన పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డిపై అవిశ్వాసం నెగ్గడంతో శుక్రవారం అధ్యక్ష ఎన్నిక కోసం సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ కోరం లేకపోవడంతో శనివారానికి వాయిదా వేశారు. శనివారం మెజార్టీ డైరెక్టర్‌లందరూ హాజరు కావడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. గతంలో సొసైటీ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉండగా అవిశ్వాసంతో ప్రస్తుతం కాంగ్రెస్ సొసైటీ పీఠాన్ని దక్కించుకుంది. కుమార్ యాదవ్ ఎన్నిక పట్ల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్‌లు గుర్రం సురేష్ గౌడ్, ధరంసోత్ రామ్‌సింగ్, రామంచ చంద్రయ్య, గడ్డం సుమలత, నల్లాని సమ్మారావ్, తూర్పునూరి రమేష్ గౌడ్, దుగ్యాల సుధాకర్ రావు, నామాల రమేష్, పూజారి రాజేందర్ గౌడ్, ఆవుల రాజమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, ఎంపిపి కావటి రజిత-రవీందర్, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, చెల్పూర్ సొసైటీ అధ్యక్షులు గండ్ర సత్యనారాయణ రెడ్డి, ఎండి చోటేమియా, కట్కూరి శ్రీనివాస్, బోనాల రాజమౌళి, సుంకరి సుధాకర్ రెడ్డి, రామేశ్వరరావు, ఉపేందర్ రావు, తాళ్లపల్లి భాస్కరరావు, ముత్యాల రాజయ్య, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి: ఎంపిపి

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)*

ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా విద్యార్థులకు నిత్యం నాణ్యమైన భోజనం అందించాలని ఎంపిపి బాదావత్ విజేందర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో శనివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల వివరాలతో పాటు మౌళిక సదుపాయాలు, సమస్యలు వంటి వాటిపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పాఠశాల విద్యాకోసం రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన వసతులు నాణ్యమైన విద్య అందుబాటులో ఉందన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ పాఠశాలలను ఆదర్శంగా నిలుపాలన్నారు. అంతేగాక విద్యార్థుల్లో అభ్యాసన సమార్ధ్యాలను పెంపొందించాలన్నారు.వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో భారతి, ఎంఇవో రత్నమాల, మండల స్పెషల్ ఆఫీసర్ సరళ, హెచ్ఎంలు, పాపమ్మ, ప్రభాకర్‌రావు, సలీమ్, జయ, రవీందర్‌రెడ్డి, కొమురయ్య, ఇంద్రయ్య, సురేందర్, రమేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# సింగోటం రాము ముదిరాజ్ హత్యను ఖండిస్తున్నాం

**-జిల్లా అధ్యక్షుడు సుభాష్ ముదిరాజ్**

*గణపురం, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)*

సింగోటం రాము ముదిరాజ్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మెపా కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ మాట్లాడారు. కొల్లాపూర్ నియోజకవర్గం సింగోటం గ్రామానికి చెందిన రాము కొల్లాపూర్ ప్రజలు ముద్దుగా సింగోటం రామన్న అని పిలుచుకునే వ్యక్తిని బుధవారం రాత్రి సమయంలో కొంతమంది దుండగులు కక్ష పూరితంగా హైదరాబాద్‌లోని యూసఫ్‌గూడలో దారుణంగా హత్య చేయడం తీవ్రమైన బాధను కలిగించిందన్నారు. కొల్లాపూర్ ప్రాంతంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ పేరుతో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎనలేని సేవా కార్యక్రమాలు చేస్తూ యువతలో మంచి పేరు సంపాదించుకున్న సింగోటం రామన్న ముదిరాజ్ ఎన్నికల సమయంలో చాలా క్రియాశీలకంగా పనిచేయడం జరిగిందని తెలిపారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడి హత్య తీవ్ర అనుమానాలకు దారితీస్తుందని, దీని వెనుకాల రాజకీయ కోణం ఉంటే మాత్రం పోలీ సులు వదిలే యకు ండా న్యాయమైన విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్, జిల్లా నాయకులు జోడు ఈశ్వర్, చెక్క బాబురావు, రేగుల సహదేవ్, అల్లం స్వామి, జోడు ప్రదీప్, పెండ్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలి

-జెడ్పి సీఈవో రమాదేవి

మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త



జిల్లాలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లాప్రజాపరిషత్ సీఈవో రమాదేవి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని పర్వతగిరి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాలలో పదొవతరగతి విద్యార్థులను సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రాబోయే పదొవతరగతి పరీక్షలు కేవలం 37రోజుల సమయం మాత్రమే ఉందని వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకదృష్టి సారించి వారు ఉత్తీర్ణత సాదించుటకు కృషిచేయాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, జిల్లాకు పేరు తీసుకరావాలన్నారు. విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో పట్టుసాధిస్తే విజయం సాదించవచ్చున్నారు. ఎసిజిఈ మందుల శ్రీరాములు మాట్లాడుతూ ఈ నెల 13న జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరిలో మోటివేషనల్ క్లాస్ ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## మత రాజకీయాలను వ్యతిరేకించాలి

మహబూబాబాద్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త



కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న మత రాజకీయాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ఇఫ్టూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి జబ్బార్, బిఒసి జిల్లా ప్రధాన కార్యదర్శి తెలబోయిన లక్ష్మయ్యలు పిలుపునిచ్చారు. శనివారం సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 16న చేపట్టే పారిశ్రామిక సమ్మె, గ్రామీణభారత్ బంద్‌ను జయప్రదం చేయాలన్నారు. కార్పోరేట్, మతోన్మాద విధానాల వలన కార్మికవర్గం, రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని వాపోయారు. మతం పేరుతో ఓట్లు దండుకొని మూడవసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని దీన్ని వ్యతిరేకించాలన్నారు. వెంటనే నాలుగు లేబర్‌కోడ్‌లను, రోడ్‌ట్రాన్స్‌పోర్టు బిల్లును రద్దుచేయాలన్నారు. కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని తదితర డిమాండ్‌లతో జాతీయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్‌మోర్చ ఆధ్వర్యంలో తలపెట్టిన సమ్మెను కార్మిక, కర్షక, రైతన్నలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హుస్సెన్, రాము, కళ్యాణ్, ముత్తయ్య, సైదులు, బావ్‌సింగ్, వేణు, భరత్, శంకర్, ప్రవీణ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ బోగ్ బండారోను ఘనంగా నిర్వహించాలి

చిన్నగూడూరు,ఫిబ్రవరి10,ప్రభాతవార్త



సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఈ నెల 15న మండలంలోని అన్ని తండాలలో హర్ ఘర్ బోగ్ బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్ అన్నారు. శనివారం సంబందిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా సేవాలాల్ జయంతి వేడుకల్లో అందరు పాల్గొనాలన్నారు. మండలంలోని బంజారా ఉపాధ్యాయులు ఇతరత్ర శాఖలలో పనిచేసే బంజారా ఉద్యోగస్తులు స్వచ్ఛందంగా సెలవు తీసుకొని సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనాలన్నారు. గత ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10కోట్ల నిధులను కేటాయించి అధికారికంగా నిర్వహించాలన్నారు. జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బానోత్ రెడ్డి, గుగులోతు సుధాకర్, మంగిలాల్, రంగయ్య, లాలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

గార్ల, ఫిబ్రవరి10 ప్రభాతవార్త:



రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి రాష్ట్ర బడ్జెట్ ఓటన్ బడ్జెట్‌లో రైతు రుణమాఫి,గిట్టుబాటుధర, తదితర అంశలు ప్రస్తావించక రైతులను విస్మరించిందని భారతీయ జనతాపార్టి జిల్లా నాయకురాలు గుండెబోయిన నాగమణి విమర్శించారు. ప్రవేశపెట్టిన రాష్ట్రబడ్జెట్‌పై మండల పరిధజ సీలంపేట గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమే స్పందించి మాట్లాడారు. రైతుప్రభుత్వమని గొప్పలు చెప్పుకోవడమేనని తప్పా రైతుబంధుకు మాత్రమే నిధులు కెటాయించడం, వరికి క్వింటాళ్ళకు 500రూ.లు బోనస్ కెటాయింపు లేకపోవడం ధారుణమాన్నారు. రైతురుణమాఫికి 25వేల కోట్లు అవసరం కాని వాటిని చూపకుండా రుణమాఫి కార్యచరణచేస్తామనడం రైతు మోసపూరిత మాటలేనని విమర్శించారు. అర్హులైన లబ్దిదారులకు ఇంధిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 7740కోట్లు కెటాయించచడం బట్టి చూస్తే ఈఆర్థిక సంవత్సరంలో ఇంధిరమ్మ ఇండ్లు లేవని స్పష్టమవుతుందన్నారు. 32వేల కోట్ల ద్రవ్యలోటు బడ్జెట్‌ను ఎలా సర్దుబాటు చేస్తారో చూపకపోవడం కాంగ్రేస్ ప్రభుత్వం కెసిఆర్ బాటలోనే నడుస్తుందనిపిస్తుందన్నారు. ప్రవేశపెట్టిన బడ్జెట్ బట్టి ఈయేడాదికి రైతురుణమాఫి విషయం మరిచిపోవాలని విమర్శించారు.

## కోడి భావ్యశ్రీ కుటుంబాన్ని పరామర్శించిన ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి

ఖానాపురం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



కోడి భావ్యశ్రీ కుటుంబాన్ని పరామర్శించి 50కేజీల బియ్యాన్ని ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ అందించారు.గత వారం రోజుల క్రితం భువనగిరి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్లో 10వ తరగతి చదువుతున్న కోడి భావ్య, వైష్ణవి హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన ఆటో డ్రైవర్ ఆంజనేయులు వార్డెన్ వంట మనిషి పిటిలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారిని శిక్షించాలని అదేవిధంగా భావ్యశ్రీ వైష్ణవిలా కుటుంబాలకు 10లక్షల రూపాయల ఎగ్స్గేషియా చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు.గత నెల రోజుల నుండి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో జరుగుతున్న ఆత్మహత్యలపై ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి విద్యార్థినిలు ఆత్మహత్య చేసుకోవడానికి మూలాలు తెలుసుకొని విద్యార్థులకు అవగాహన కల్పించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండే విధంగా ప్రణాళికను ఏర్పాటు చేయాలని అన్నారు.సాంఘిక సంక్షేమ గురుకులాల కళాశాల పాఠశాలలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శివ, ప్రశాంత్, వినయ్, ప్రసాద్, ప్రమోద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి రబ్బీపోటీలకు కేజీబీవీ పాఠశాల విద్యార్థిని ఎంపిక

దుగ్గొండి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండల ంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థిని బి.కీర్తన జాతీయ స్థాయి రబ్బీపోటీలకు ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల అన్నారు. మండల ంలోని పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రస్థాయి రబ్బీపోటీలు ఈ నెల 3, 4వ తేదిల్లో యాదాద్రి జిల్లాలో రాష్ట్ర స్థాయిలో రబ్బీ పోటీల్లో గెలుపొందారన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైందన్నారు. ఈ నెల 13, 14వ తేదిల్లో ఐఐటి గాంధీనగర్ పలాచ్, గుజరాత్‌లో జరిగే రబ్బీ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. అనంతరం విద్యార్థిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా జీసీడీవో ఫ్లోరెన్స్, పీఈటీ లావణ్య, ఉపాధ్యాయులు రమ, సుభాషిణి, పుష్పలీల, సరస్వతి, స్రవంతి, సంధ్య, రాధిక, కవిత, రమ్యశ్రీలు పాల్గొన్నారు.

## పశుమిత్రలకు వేతనాలు నిర్ణయించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి19,ప్రభాతవార్త



రాష్ట్రంలో పనిచేస్తున్న 2500మంది పశుమిత్రలకు కనీస వేతనాలు నిర్ణయించి మౌళిక సదుపాయాలు కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఫిబ్రవరి16న జరిగే దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్‌బంద్‌లో పశుమిత్రలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. పశువైద్యశాలలు అందుబాటులో లేని ప్రాంతాలలో ఎనిమిది సంవత్సరాల క్రితం శిక్షణ ఇచ్చి పశుమిత్రలను నియమించారని వారిలో వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళలే అధికంగా ఉన్నారని వారికి ఎలాంటి వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం వెట్టిచారికి చేయించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం పశుమిత్రలకు కనీసవేతనాలు నిర్ణయించి గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. పశుమిత్ర వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కొత్త రజిని, గుగులోతు ఝాన్సీ, భూక్య అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

గార్ల, ఫిబ్రవరి10 ప్రభాతవార్త:



మండల కేంద్రం తహశీల్దార్ బజార్ ముస్లీం వాడలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన షేక్ మదార్‌బేగ్ కుటుంబాన్ని శనివారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పరామర్శించారు. 11వరోజు సందర్భంగా స్వంత నివాసంలో సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రేస్ నాయకులతో కలిసి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడం విచారకరమన్నారు. ధైర్యంగా ఉండాలని మనోధైర్యం అందించారు. మండల కాంగ్రేస్ వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, నాయకులు శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, షేక్. యాకూబ్‌పాష, జి.వీరన్న, ఇమ్రాన్, మోహిన్, షబ్బీర్, కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

## 16న ట్రాన్సుపోర్టు వాహానాల సమ్మె

**నెల్లికుదురు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

ఈ నెల 16న తెలంగాణ రాష్ట్ర ట్రాన్సుఫోర్ట్సు వాహానాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు సమ్మెను కొనసాగిస్తున్నట్లు శనివారం స్థానిక తహాశీల్దార్ రాజుకు వినతిపత్రం అందచేసినట్లు ట్రాన్సుఫోర్ట్సు వాహానాల జాయింట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షులు సూదగాని ఉపేందర్‌గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.....కేంద్రప్రభుత్వం 2019 అండ్ హిట్ అండ్ రన్ వన్‌టు సెక్షన్ రద్దు చేసి,మోటారు కార్మికులకు తగిన విదంగా న్యాయం చేయాలని,రవాణా సంక్షేమ చట్టాన్ని ఏర్పాటు చేయాలని డ్రైవర్లు నష్టపోకుండా ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేండ్ల ప్రవీణ్,కోశాధికారి గుండెబోయిన అశోక్,సభ్యులు



మహాబూబ్ అలీ,గంధం వెంకటేష్,ఆకుల ప్రభాకర్,దొంతుల పుల్లయ్య,సింగారం ప్రసాద్,తోట నవీన్,గంధసిరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యార్థుల ప్రత్యేక కార్యక్రమం

**ఇనుగుర్తి,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన రైతు వేధికలో ప్రో.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ కళాశాల వరంగల్‌లో 4వ సంవత్సరం వ్యవసాయ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు శివలిం గారెడ్డి,శ్రీరావ్ు,సాయి తరుణ్ రెడ్డి,శ్రీకర్‌లు ' పార్టిసిపేటల్ రూరల్ అప్రైజల్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాగంగా గ్రామంలో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలను, ప్రజలకు ఉపయోగపడే వనరులను చిత్ర రూపంలో ప్రదర్శించి,గ్రామంలో పంటల విస్తీర్ణాలను,పంటల సాగు వంటి పలు విషయాలను కళాశాల డీన్ బలరాం రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి తహాశీల్దార్ సూర్యనారాయణ,కెవికె



మల్యాల కోఆర్డినేటర్ మాలతి,ఏఈఓ మురళి,మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకారణంగా రేషన్ డీలర్ తొలగింపు

**ఇనుగుర్తి,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

మండలంలోని 21వ నెంబర్ కలిగిన రేషన్‌షాపు డీలర్ 2015 సంవత్సరంలో మరణించడంతో అప్పటినుండి నేటి వరకు మరోక డీలర్ రాజుకు బాద్యతలు ఇవ్వడంతో ఏలాంటి ఫిర్యాదులు లేకుండా పంపిణీ చేస్తున్నప్పటికి ఆకారణంగా ఇంచార్జీ రేషన్ డీలర్ తొలగింపు చేసి,సస్పెండ్ ఐన మరోక డీలర్‌కు ఇవ్వడాన్ని మానుకుని రాజుకే ఇంచార్జీ బాద్యలు ఇవ్వాలని కోరుతూ ఎంపిటీసి పింగిలి రజితశ్రీనివాస్ తహాశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. వినతిపత్రం స్వీకరించిన జూనియర్ అసిస్టెంట్ భగవాన్ మాట్లాడుతూ...వినతిపత్రం వివరాలను అర్‌డిఓడిసిఓ జిల్లా కలెక్టర్‌కు అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న,ఎంపిటీసి మంజుల



మంగ్యానాయక్,మాజీ సర్పంచ్‌లు మామిడి శోభన్,జాటోతు రామన్న నాయక్,బానోతు సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు అందుబాటులో టీఎస్‌జీవోస్

**-ఆకుల రాజేందర్**

**ప్రభాతవార్త- సుబేదారి:**

టిఎస్‌జీవోస్ యూనియన్ భీమదేవరపల్లి యూనిట్ నూతన కార్యవర్గాన్ని కలెక్టరేట్‌లోని టీఎన్‌జీవోస్ భవన్లో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికాఇర జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్ వ్యవమరించారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వంతో కలిసి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తామని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వారి మార్గదర్శకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుటకు కృషి చేస్తామని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి హక్కులను కాపాడుతూ వారి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులకు టిఎన్‌జీవోస్ యూనియన్ నాయకత్వం అనునిత్యం నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని అన్నారు. భీమదేవరపల్లి నూతన అధ్యక్షులుగా వి.సుధాకర్‌రెడ్డి, కార్యదర్శిగా బి.వెంకటేశం, కోశాధికారిగా ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రామ్ సురేష్, నరేందర్, జాఫర్, అనిత, పూర్ణ చందర్, జాయింట్ సెక్రటరీలుగా దుర్గయ్య, అనిల్, వినీల్‌రెడ్డి, గౌస్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నరేష్‌రెడ్డి, రాజునాయక్, రమేష్, సంపృ, సంజీవ్, పబ్లిసిటీ సెక్రటరీలుగా అనంత్‌రెడ్డి, బైరి శ్రీను, ప్రభాకర్, సాంబరాజులతో పాటుగా నూతనంగా ఎన్నికైన మిగతా కార్యవర్గ బాద్యులను సమావేశం అనంతరం ఘనంగా సన్మానించారు. జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాదికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నాయకులు శ్యాంసుందర్, రామునాయక్, జిల్లా నేతలు సలీం ఆకుల రాజమౌళి, సురేష్, రాజేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఇందిరా, ప్రియదర్శిని, రాజేష్‌ఖన్నా, శ్రీనివాస్, ప్రణయ్, పృద్వీరమేష్ పాల్గొన్నారు.

## పది విద్యార్థులు ఉత్తమజీపీఏనుసాధించాలి

**పర్వతగిరి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

పది విద్యార్థులు ఉత్తమ జీపీఏను సాధించాలని జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం పర్వతగిరి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ బుక్స్, ఎగ్జామ్ ఫ్యాడ్లు, మోడల్ పేపర్లను అందించారు. వార్డెన్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## బడ్జెట్ సంక్షేమానికి పెద్దపీట

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలిసారి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను 2,75,891కోట్లతో ఆర్థిక మంత్రి మల్లుభట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా సంక్షేమరంగానికి 53వేల కోట్లకుపైగా కేటాయించడం, విద్యార రంగానికి దాదాపు 21వేల కోట్లకు పైగా నిధులు కేటాయించడం మంచి పరిణామం అని అర్ధశాస్త్ర విభాగాధిపతి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ తెలిపారు. యూనివర్శిటీల మౌలిక సదుపాయాల అభివృద్ధికి అదనంగా రూ.500కోట్ల నిధులు కేటాయించడం యూనివర్శిటీలో మంచి విద్య అందించడానికి నాణ్యమైన పరిశోధన చేయడానికి దోహదపడుతాయని తెలిపారు. ఎస్సీ సంక్షేమానికి 29వేల కోట్లకు పైగా ఎస్టీ సంక్షేమానికి 13వేల కోట్లకు పైగా నిధులు కేటాయించడం వల్ల వారు ఆర్థిక పురోభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందన్నారు. నీటిపారుదల రంగానికి దాదాపు రూ.28కోట్లకు పైగా వ్యవసాయ రంగానికి దాదాపు 19వేల కోట్లకు పైగా నిధులు కేటాయించడం వల్ల రైతులకు, వ్యవసాయదారులకు నీటిపారుదల రంగానికి మేలు చేకూరుతుందని తెలిపారు. కొత్తగా ప్రవేశపెట్టిన గిగ్ ఎకనామితో అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులలకు కూడా ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరిగిందని, ఇది వారిని ఆర్థికంగా బలోపేతం కావడానికి దోహదపడుతుందని అన్నారు. బడ్జెట్ మొత్తం కూడా సంతులితంగా, అసమానతలు తగ్గించే విధంగా ఉందని తెలిపారు.

## ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థి పీవీకి భారతరత్న

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**



భారతదేశ ఆర్థికసంస్కరణల పితామహుడు, మాజీ ప్రధాని పాములపర్తి నరసింహారావు (పీవీ)కి భారతరత్న రావడం వరంగల్ జిల్లాకు ఎంతో గర్వకారణం అని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం పీవీకి భారతరత్న ప్రకటించినందున శనివారం కళాశాలలో పీవీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూదేశంలో ఆర్థిక సరళీకరణ విధానాలను ప్రవేశపెట్టి నేడు అత్యంత స్థాయికి తీసుకరాగలిగిన వ్యక్తుల్లో పీవీ మొదటి వ్యక్తి అని అన్నారు. కళాశాల పూర్వ విద్యార్థిగా గౌరవించుకోవడం కళాశాలలోని ప్రతీ వ్యక్తి గౌరవించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య హానుమంతు, సహాయక రిజిష్టర్ సరళదేవి, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలి


**ఆలేరు ప్రభాతవార్త:**

ఆలేరు మండల కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని కొల్లూరు గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి కోరారు. శనివారం కొల్లూరు గ్రామంలో రూ.15లక్షలతో ఎన్‌ఆర్‌జిఎస్ నిధులతో బీసీ కాలనీలో సీసీ రోడ్లును ప్రారంభోత్సవం చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతరం ప్రత్యేక అధికారికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ కోటగిరి జయ్యమ్మ, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య, వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు మహామూద్, మస్తాన్, కోటగిరి శ్రీధర్, గ్యాదపాక దీప తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఎంపిగా అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణనాయక్ అన్నారు. గూడూరు మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మండలస్థాయి సామాజిక కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా జెడ్పీచైర్మన్‌గా సేవలందించిన తన సతీమణి లకావత్ ధన్వంతి జిల్లా అభివృద్ధిలో తన మార్కు చూపించారన్నారు. ఇప్పుడు తనకు ఎంపిగా అవకాశం ఇస్తే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ఎన్ని కష్టాలు, ఇబ్బందులు ఎదురైనా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ధైర్యంగా పార్టీ కొరకు పని చేసానన్నారు. గిరిజన రిజర్వుడ్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని, అందులో తనకు అవకాశమిస్తే సమస్యల పట్ల ప్రశ్నించే గొంతుకగా పని చేస్తానని, వాటి పరిష్కారానికి, అభివృద్ధికి కంకణ బద్ధుడనై పని చేస్తానన్నారు. ప్రజలు ఏదైతే అభివృద్ధి కోరుకొని అధికారం కట్టబెట్టి చట్ట సభలకు పంపిస్తారో వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలి తప్ప స్వలాభం కొరకు పని



చేయకూడదన్నారు. కేంద్రంలో మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే దళిత, గిరిజన, ఆదివాసీలు నష్టపోయే అవకాశం ఉందని, అందుకని కాంగ్రెస్‌పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని లక్ష్మీనారాయణనాయక్ కోరారు. ఈ సమావేశంలో గుగులోతు భీమానాయక్, వాంకుడోతు మంగీలాల్, రాందాస్, గోపి, చందులాల్, రాంబాబు, సుజాత పాల్గొన్నారు.

## కేసముద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

కేసముద్రం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న డిమాండ్ చేసారు. ఈమేరకు ఆపార్టీ ఆధ్వర్యంలో శనివారం తహసిల్ కార్యాలయంలో ఆర్ఐ సౌందర్యకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ అన్ని ప్రాంతాల నుండి రైలు,రోడ్డు మార్గాలు కలిగి ఉన్న కేసముద్రం పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం వల్ల చాలా గ్రామాల విద్యార్థులకు లబ్ది చేకూరుతుందన్నారు. ప్రభుత్వం దీనిపై పరిశీలన జరిపి కళాశాల మంజూరు చేయాలని, లేదంటే తమ డిమాండ్ సాధన కొరకు దశలవారీ ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ



నాయకులు బిచ్చానాయక్, ఏకలవ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేతిరి ఉప్పలయ్య పాల్గొన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## వ్యవసాయ విద్యార్థుల క్షేత్ర సందర్శన

గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మండలంలోని కొల్లాపురం గ్రామంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు క్షేత్ర సందర్శన కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తూలనం కార్యక్రమం క్రింద బిఎస్‌సి అగ్రికల్చర్ విద్యార్థుల బృందం గ్రామంలో తమ కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో భూమి రకాలు, గ్రామంలో పండించిన పంటల రకాలు, గ్రామంలో ఉన్న నీటి వనరులు, పంటల మార్పిడుల గురించి ఎంపిక చేసిన రైతుల నుండి తెలుసుకొని వారికి అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎడి బలరాం, అసిస్టెంట్ ప్రొఫెసర్లు హేమశరత్‌చంద్ర, సౌజన్య, బొద్దుగొండ, కొల్లాపురం మాజీ సర్పంచ్‌లు ముక్క లక్ష్మణ్‌రావు, పిన్నింటి సుధాకర్‌రావు, ఎంపిటిసి కవితవెంకన్న, యూనివర్సిటీ విద్యార్థినులు సాహితి, సంజన, సింధు, తేజస్విని, వినూత్న పాల్గొన్నారు.

## గృహజ్యోతి సర్వే పరిశీలించిన డిఇ

కేసముద్రం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలలో ఒకటైన గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్ లబ్దిదారుల గుర్తింపు కొరకు కేసముద్రం మండలంలో విద్యుత్ ఉద్యోగులు చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని డివిజనల్ ఇంజనీయర్ విజయ్‌కుమార్ పరిశీలించారు. ప్రభుత్వం 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించిన వారికి ఉచితం విద్యుత్ అందజేయనున్న క్రమంలో దానిని అమలు చేసేందుకు లబ్దిదారుల వివరాల సేకరణ కొరకు ఈ సర్వే చేపట్టగా దానిని పరిశీలించిన డిఇ సిబ్బందికి, వినియోగదారులకు పలు సూచనలు చేసారు. ఉచిత విద్యుత్ కొరకు ధరఖాస్తు చేసుకున్న ప్రతి వినియోగదారుడు విద్యుత్ సిబ్బందికి వారి పూర్తి వివరాలు అందించి యాప్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా సర్వేను వేగంగా కొనసాగించి త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఇ రాజు, ఎస్ఎ శ్రీనివాస్, జయంత్‌కుమార్ పాల్గొన్నారు.

## పివికి భారతరత్న పట్ల హర్షం

కేసముద్రం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

భారత మాజీ ప్రధాని పివి నర్సింహరావుకు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని అందజేయడం పట్ల బిఆర్ఎస్ సోషల్‌మీడియా మండల కన్వీనర్ వాంకుడోత్ తరుణ్‌నాయక్ హర్షం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా పివి శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పివికి కేంద్రం భారతరత్న పురస్కారం అందించాలని కోరిందన్నారు. పివికి ఈ పురస్కారం దక్కడం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవంగా భావించాలన్నారు. పివి కూతురు వాణీదేవికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి కెసిఆర్ ప్రభుత్వం పివిని గౌరవించిందన్నారు. భారతరత్న పురస్కారం అందజేసిన ప్రధాని మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి తురుణ్‌నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:



భారత న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలని, లేబర్ యాక్ట్ చట్టాన్ని నాలుగు కోడ్‌లుగా విభజించడానికి రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అందరు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆర్టీసి కార్మికులు విజ్ఞప్తి చేశారు. శనివారం రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా వరంగల్-1 డిపో, వరంగల్ -2 డిపోల ముందు ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన కరపత్రాలు, వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రీజియన్ కార్యదర్శి శ్రీనివాస్, వరంగల్ టూ డిపో కార్యదర్శి రవీందర్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ ట్రేజరర్ ఎన్.శ్రీనివాసులు, వరంగల్ వన్ డిపో కార్యదర్శి బి.యూ.చారి, వరంగల్-2 డిపో కార్యదర్శి వై.శ్రీనివాస్, హనుమకొండ డిపో కార్యదర్శి పి.మహేందర్, డిపో కార్మికులు పాల్గొన్నారు

## మున్సిపల్ అభివృద్ధి పనులను పరిశీలించిన డిల్లీ బృందం

నర్సంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



డిల్లీ జనరల్ సెక్రటరియట్ ప్రతినిధుల బృందం శనివారం పట్టణంలోని మున్సిపాలిటి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గుంటి రజిని కిషన్ అధ్యక్షతన సమావేశం నిరహించి పట్టణంలో జరుగ ుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చించారు. అనంతరం మాదన్నపేట రోడ్డులో గల స్మశానవాటికలో నిర్మించిన ఆకలిమజిలి ఆవాస భవనాన్ని సందర్శించారు. అదేవిధంగా హరితహారం కోసం పెంచుతున్న మొక్కలను నర్సరీలను పరిశీలించారు. కమీషనర్ వెంకటస్వామి, 12వ వార్డు కౌన్సిలర్ మహ్మద్ మహబూబ్‌పాషా, ఎఇ శాంతిస్వరూప్, డీఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం

గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన రాహుల్‌గాంధీ సేవా సమితి మండల అధ్యక్షుడు జన్ను రాజు అనారోగ్య కారణంగా పది రోజుల క్రితం మృతి చెందగా అతని కుటుంబ సభ్యులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పలువురు శనివారం పరామర్శించారు. రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు రూ.15వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎండి యాకుబ్‌పాషా, కన్నెబోయిన వెంకన్న, మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, కోరె కుమారస్వామి, ఎండి ఖదీర్, హెచ్చు శివకృష్ణ, సతీష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా తహసిల్దార్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో కూడా జన్ను రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి క్వింటా బియ్యం అందజేసారు.

## చికిత్స పొందుతున్న నాయకుడికి పరామర్శ

గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



నెల రోజుల క్రితం గూడూరు పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న మండలంలోని గాజులగట్టు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గోపగాని మహేందర్‌ను ఆ గ్రామ మాజీ సర్పంచ్‌తో పాటు పలువురు పరామర్శించారు. ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ ధర్మసోత్ ధంజ్యా, మాజీ ఉపసర్పంచ్ చంద్రమౌళి, విలేకరి బోడ రాజునాయక్‌లు ఉన్నారు.

# సమ్మక్క ఆగమనానికి దారేది..?

**-పిచ్చిచెట్లు మొలిచి కాలిబాట కనుమరుగు**
**-వారం రోజుల ముందుగానే చిలకలగుట్ట దారి పరిశీలన**
**-ఎండోమెంట్ ఈవో నిర్లక్ష్యంపై కలెక్టర్, పూజార్లు ఆగ్రహం**
**-రెండు, మూడు రోజుల్లో మరమ్మత్తులు చేయించాలని ఆదేశం**
**-అధికారులంతా అందుబాటులోనే ఉండాలి**
**-ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*మేడారం, ప్రభాతవార్త :*

సమ్మక్క దేవత ఆగమనానికి దారేదని ఎండోమెంట్ ఈవోను కలెక్టర్ ప్రశ్నించారు. మహాజాతర ఇంకా 8 రోజులే ఉందని, దేవతను గుట్ట నుండి గుడికి తీసుకువస్తారు కదా .. దారి ఇలాగే ఉంటుందా ..? చిలకలగుట్ట ఎండోమెంట్ పరిధిలోని వస్తుంది ... మీరేం చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం మధ్యాహ్నం సమ్మక్క పూజార్లతో కలిసి ఎండోమెంట్ ఈవోను తీసుకుని పోలీసు అదికారులతో ములుగు కలెక్టర్ చిలకల గుట్టను సందర్శించారు. వాగు ఒడ్డు గల ప్రధానదారి నుండి కిందకు దిగి కాలిబాటను పరిశీలించారు. పిచ్చిచెట్లు మొలిచి కాలిబాటంతా మూసుకు పోయింది. ఇదేమి పరిస్థితి అని ఈవోను పిలిచి అడిగారు. గుట్టకు వెళ్ళే దారి ఈ విధంగానే ఉంటుంది. అంత నిర్లక్ష్యం





ఎందుకని చివాట్లు పెట్టారు. పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు పస్ర సీఐ శంకర్ పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ కాలిబాట గుండా చిలగుట్టకు వెళ్తారని, ముందుగానే పూజార్లంతా గుట్టపైకి ఎక్కి సమ్మక్క దేవతను సన్నద్ధం చేస్తారని, సాయంత్రం ఆరు గంటల సమయంలో డోలీల మోత మోగుతుండగా సమ్మక్క దేవతను కిందికి వస్తున్నట్లుగా ఓ మోస్తారు శబ్ధం వస్తుందని అన్నారు. ఈ క్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ .. రెండు, మూడు రోజుల్లో ప్రధాన రోడ్డు నుండి చిలకలగుట్ట వరకు కాలినడకన వెళ్ళే దారంతా మరమ్మత్తులు చేపించాలని ఆదేశించారు. అంతేకాకుండా ఈ బుధవారం మండెమెలిగే పండుగ, మళ్ళీ బుధ, గురు వారాలు జాతర ప్రారంభం అవుతుంది. కనీసం దేవుడి గుట్ట దారిని పట్టించుకోకపోవడం ఏమీ బాలేదని అన్నారు. ఇప్పటికైనా పూజార్లను వెంట తీసుకుని పోలీసు అధికారుల సహకారంతో సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

# ప్రజాపాలన దరఖాస్తుల సర్వే వివరాల నమోదును త్వరగా పూర్తిచేయాలి

**మొదటి పేజి తరువాయి :**

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మీ పథకం కింద గ్యాస్ సబ్సిడీ ఆర్జీదారుల సమగ్ర వివరాలను యాప్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి జనగామ పట్టణంలోని గణేష్‌వాడలో శనివారం పర్యటించారు. ఈసందర్భంగా గ్రామ, వార్డు, స్థాయిలో పీపీ యాప్‌లో ఏవిధంగా నమోదు చేస్తున్నారనే వివరాలను స్వయగా పరిశీలించి బృందం సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 7నుంచి 14వ తేదీ వరకు జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. పారిశుధ్యం, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మొక్కల పెంపకం, సంరక్షణకు సంబం దించి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకాధికారులు తహసీల్దార్లు, ఎంపీడీవోతో నిత్యం టెలీకాన్స రెన్స్‌లు నిర్వహిస్తు అధికారులకు దిశా నిర్దేశాలు తగుసూచనలు జారీచేస్తున్నారు. ప్రజాపాలన



ప్రత్యేక యాప్‌లో నమోదు చేయటంలో వెనుకంజలో ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటు న్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీసీఎస్ఓ ఎం.రోజారాణి, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, సంబంధిత అధికారులు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన ఎత్తు బంగారం మొక్కులు..

*చిట్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

ప్రతి రెండేళ్లకోసారి మాఘ శుద్ధ ద్వాదశి మాసంలో జరిగే సమ్మక్క-సారలమ్మ మహ జాతరకు ఎత్తు బంగారం సమర్పించుకోవడం ఆనవాయితీ. కోరిన కోరికలను తీర్చే అమ్మవార్లను దర్శించుకొని భక్తులు తన్మయత్వాన్ని పొందుతారు. మొదటికి అనగా తాడువాయి మండలం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకొని అమ్మవార్ల ఆశీర్వాదాన్ని పొందడం తెలంగాణ ప్రాంత ప్రజల విశ్వాసంగా నిలుస్తుంది. అమ్మవార్లకు ఎతుతన బంగారం(బెల్లం) సమర్పించుకోవడం ఆనవాయితీ ప్రకారం వస్తుంది. అయితే అమ్మవార్లకు సమర్పించే ఎత్తు బంగారం కార్యక్రమాలు మండలంలో ముమ్మరంగా మొదలయ్యాయి. ఈనేపథ్యంలో మండలకేంద్రానికి చెందిన పిట్టల శ్రీజ-సతీష్ దంపతుల కవల పిల్లలైన త్రియాన్స్, రియాన్స్ ఎత్తు



బంగారం తూకం వేసి అమ్మవార్లకు సమర్పించనున్నట్లు పిల్లల తల్లిదండ్రులు తెలిపారు. భక్తులు ప్రతి జాతరకు లక్షలాదిగా వెళ్లి మొక్కులు సమర్పించుకోవడం జరుగుతుందని వ్యాపారస్తులు తెలిపారు.

## విశ్వకర్మ పథకం ద్వారా కళాకారులు నైపుణ్యాలు పెంపొందించు కోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్**

*ములుగు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :*

ఎంఎస్ఎంఈ డిఎఫ్ఓ బాలానగర్, ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం హైదరాబాద్ వారిచే, ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై ఒక రోజు సెమినార్ కమ్ అవేర్‌నెస్ ప్రోగ్రాంను ములుగు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ విశ్వకర్మ పథకం ద్వారా కళాకారులు నైపుణ్యాలను పెంపొందిచే విధంగా శిక్షణ అందించడం, టూల్ కిట్‌లు, పరికరాలు పంపిణీ చేయడం మరియు ఉత్పత్తులకు మార్కెటింగ్‌ను సులభతరం చేయడమే లక్ష్యంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ములుగు



జిల్లాలోని చేతి వృత్తుదారులకు ప్రయోజనం చేకూర్చేల ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. హస్తకళాకారుల ఉత్పత్తులకు బ్రాండింగ్ అవకాశాలు లిగించం, ఆధునిక యంత్రాలు సమకూర్చడం, నైపుణ్యాన్ని అభివృద్ధి పరిచే శిక్షణ ఇవ్వడం, గృహ ఆధారిత స్టార్ట్ అప్ యూనిట్లను స్థాపించగోరే మహిళా పారిశ్రామిక వేత్తలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ జిఎం ఇండస్ట్రీస్, అసిస్టెంట్ డైరెక్టర్ శివ రామ ప్రసాద్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ తుల రవి, బీసీ సంక్షే జిల్లా అధికారి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపవద్దు...

**-అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడ్డ వారిని పిలిపించి అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత చర్యలలో భాగంగా ప్రమాదాల గురించి విపులీకరించారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి వివరిస్తూ తమపై ఆధారపడ్డ కుటుంబీకులకు జరిగే నష్టాలను కళ్లకు కట్టినట్లు వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారితో పాటు, వారి కుటుంబ సభ్యులకు సైతం కౌన్సిలింగ్ నిర్వహించి, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారితో మద్యం తాగి వాహనాలు నడుపబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ రవీందర్, ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఫస్ట్‌లెవల్ ఎఫ్ఎల్‌సీ

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్‌లో ఈవీఎం యంత్రాల (ఎఫ్ఎల్‌సీ) ప్రక్రియ శనివారం ఆరవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇంజనీర్ల ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పరిశీలించారు. ఈ తనిఖీ ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సాంకేతిక నిపుణులకు పలు సూచనలు చేశారు. ఈనెల 14లోగా ఎఫ్ఎల్‌సీ పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ మొదటిదశ తనిఖీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్,సాంకేతిక నిపుణులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రెండవ విడత ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

**- పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించిన డీఐఈవో**

*జనగామ టౌన్, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో రెండవవిడత ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఐదవ రోజైన శనివారంతో ముగిసినట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలో నిర్వహించిన పలు పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరీక్షా నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో మంగళవారం నుంచి రెండవ విడత ఫిబ్రవరి 6నుంచి 10వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభం కాగా, విద్యార్థిని విద్యార్థులు ఉదయం 9గంటలనుంచి 12గంటలకు నిర్వహించే జనరల్ పరీక్షకు 92మంది విద్యార్థులు హాజరు కావాల్సిన ఉండగా 89మంది విద్యార్థులు హాజరు కాగా, ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదేవిధంగా ఒకేషనల్‌కు పరీక్షలకు మొత్తం విద్యార్థులు 37మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 35మంది విద్యార్థులు హాజరుకాగా, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరిగే పరీక్షలకు జనరల్ పరీక్షలకు హాజరు కావాల్సిన విద్యార్థులు 50మంది కాగా, 49మంది విద్యార్థులు హాజరు కాగా ఒకరు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ పరీక్షకు 29మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 28మంది హాజరు కాగా, ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు తెలిపారు. ఈసందర్భంగా పరీక్షలు నిర్వహించిన కేంద్రాలను డీఐఈవో బైరి శ్రీనివాస్, డీఈసీ సభ్యులు కె.ఆంజనేయరాజు జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ జూనియర్ కళాశాలను సందర్శించి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు.